## సొంత నిధులతో చేలకు విద్యుత్ దీపాలు ..

9వ పేజీ తరువాయి ..

అందుబాటులోకి వచ్చాయి. తాజాగా మునగపాక- అరబుపాలెం రహదారి సమీపంలోని శ్రీ వీరాంజనేయ మూల సంఘం పరిధిలోని చేల్లో కూడా విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను సాయికృష్ణ స్వయంగా పరిశీలిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. సాయంత్రానికల్లా అన్ని స్థంబాలపై లైట్లు అమర్చి, రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో రాత్రి వేళల్లో చీకటి సమస్య తొలగిపోనుందని రైతులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మిగిలిన మూల సంఘాల పరిధిలో కూడా త్వరలోనే దీపాల ఏర్పాటు పూర్తి చేస్తామని సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత మునగపాక మండలంలో చీకటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని ఆయన స్పష్టం చేశారు. భీసెట్టి గోవింద్, ఆడారి కన్నారావు, శ్రీ వీరాంజనేయ మూల సంఘం రైతులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టం

9వ పేజీ తరువాయి ..

సంకల్పమని కొత్త పరిశ్రమలు, కేంద్ర సంస్థల మంజూరులు,పెట్టుబడుల ఆహ్వానం ఇవి అన్నీ స్థానిక యువత భవిష్యత్తుకు బలమైన భరోసా కల్పిస్తాయని తెలిపారు. ఉపాధితో పాటు విద్య, వైద్య రంగాలపై కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నమని తెలిపారు.ఇప్పటికే ఆరోగ్య రంగంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి అని అదేవిధంగా ఇప్పుడు కేంద్రియ విద్యాలయం మంజూరుతో విద్యా రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది అని తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక కేంద్రీయ విద్యాలయం స్థాపన కొరకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజలకు మెరుగైన విద్యా,వైద్య సదుపాయాలు అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనకాపల్లి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతాం అని ఉపాధి, విద్య, వైద్యం ఈ మూడు రంగాల్లో అనకాపల్లిని రాష్ట్రంలోనే కాక దేశంలోనూ ఆదర్శంగా నిలబెట్టడం మా లక్ష్యం అని తెలిపారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి నూతన దశలోకి ప్రవేశించిందని,ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అభివృద్ధి, ఉపాధి,విద్య రంగాల్లో జిల్లా దేశానికి మార్గదర్శకంగా ఎదుగుతోందని వెల్లడించారు.

## అచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో..

9వ పేజీ తరువాయి ..

కూటమి ప్రభుత్వం, ఎలమంచిలి నియోజవర్గం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జెడ్పీ నిధుల సహకారంతో సుమారు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ పాల్గొన్నారు. సతీష్ కుమార్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీటి సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల మంచినీటి కష్టాలను తీర్చే దిశగా ఒక మంచి ముందడుగు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం కోటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

అసెంబ్లీ సమావేశాల్లో గురువారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఏయూ సమస్యలపై తన గళం వినిపించారు. గత ప్రభుత్వంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఒక వైసిపి కార్యాలయం గా తయారు చేసుకుని బీసీ ప్రసాద్ రెడ్డి అనేది వ్యక్తి చాలా దారుణంగా పరిపాలించడం జరిగిందని అసెంబ్లీ దృష్టికి తీసుకుని వెళ్లారు. విసి నిర్ణయాలతో నష్టపోయిన ఉద్యోగులు చాలామంది ఉన్నారు. ప్రసాద్ రెడ్డి కక్ష సాధింపులుగా ఉద్యోగస్తులకు చాలా ఇబ్బందులు గురి చేశారు, ఇదే విషయాన్ని గతంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి దృష్టికి తీసుకుని వెళ్ళామని వివరించారు. ప్రసాద్ రెడ్డి ఆగడాలపై కఠినంగా చర్యలు తీసుకొని మళ్లీ ఎవరు అలా చేయకూడదని లోకేష్ గారిని కోరడం జరిగిందని తెలిపారు. ఏయూలో ప్రధానంగా ఉద్యోగస్తులు వారి సమస్య కోసం ధర్నా చేస్తుంటే గత ప్రభుత్వం వెళ్లి మరి హామీ ఇచ్చి పట్టించుకోలేదన్నారు. ఏయూలో ముఖ్యంగా డైలీ వేజ్ వర్కర్లు 28 రోజులుగా, 28 రోజుల వారిని టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా, టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారి డిమాండ్. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ఉన్నారు మంచి మనసుతో ఈ సమస్యను పరిష్కరిస్తే వారు జీవిత కాలం గుర్తుపెట్టుకుంటారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని నమ్మకంతో వారంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. వారి మేజర్ సమస్య ఇది తీరితే చాలా సంతోషంగా ఉంటుంది, గత వైసిపి ప్రభుత్వం చేయలేని పని మన ప్రభుత్వం చేసి చూపించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పీకర్ ద్వారా కోరారు.

## ఉత్తరాంధ్రకు మరో భారీ ఔషధ తయారీ కంపెనీ

9వ పేజీ తరువాయి ..

లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటుకోసం కూటమి ప్రభుత్వం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం, జడ్.చింతువ రెవెన్యూ పరిధి సీతపాలెం వద్ద సెజ్ లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలను కేటాయించింది. ఎకరా రూ.40 లక్షలకు కేటాయించడంతో పాటు అదనపు ప్రోత్సహకాలు మంజూరు చేసింది. రూ.2,300 కోట్ల పెట్టుబడితో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమను దశల వారీగా అభివృద్ధి చేయనున్నారు. 2028-29 ఆర్థిక సంవత్సరానికి సంస్థ తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ద్వారా 1,750 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయి. ఈ పెట్టుబడి స్థానిక పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించి, రాష్ట్రాన్ని అధునాతన ఫార్మాస్యూటికల్ తయారీకి కీలక గమ్యస్థానంగా మార్చడంలో దోహదపడనుంది.

## జాతీయ పార్టీలోకి ఎం.వి.ఆర్ ఎంట్రీకి సిగ్నల్స్?

అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నిత్యం సేవా కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త అనకాపల్లికి చెందిన ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ఇప్పుడు జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేయబోతున్నారనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. జాతీయ స్థాయి పార్టీ వైపు నుంచి సానుకూల సంకేతాలు రావడంతో, ఆయన తదుపరి నిర్ణయం కోసం రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ప్రజల మధ్య బలమైన స్థానం ఏర్పరుచుకున్న ఎం.వి.ఆర్, తన రాజకీయ ప్రయాణంలో కీలక మలుపు తిప్పే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం? ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తన అనుచరగణం, అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు తెలుసుకుని... తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తు న్నట్లు ఆయన ఆత్మీయులు చెబుతున్నారు."ప్రజల ఆశయాలే నాకు దిక్సూచి" అనే భావనతో ముందుకు సాగే ఎం.వి.ఆర్, కేవలం పదవుల కోసం కాదు... అభివృద్ధి, ప్రాంతీయ ప్రగతి కోసం పెద్ద వేదిక అవసరమని భావిస్తున్నారట. జాతీయ పార్టీతో చేతులు కలిపితే మన ప్రాంతానికి మరింతగా అభివృద్ధి చేయొచ్చనే ధోరణిలో ఎంవిఆర్ ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ పరిణామంతో స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడే అవకాశముందని తెలుస్తోంది. ఎం.వి.ఆర్ తీసుకునే నిర్ణయం రాబోయే ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇదే జరిగితే స్థానిక రాజకీయాల్లో భారీ మార్పులు ఖాయం అన్న మాట వినిపిస్తోంది.ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఒక్కటే చర్చ --ఎం.వి.ఆర్ నిర్ణయం ఎటు? జాతీయ జెండా కింద కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందా? లేదా మరో వ్యూహం అమలు చేస్తారా? ఎం.వి.ఆర్ అడుగు ఇప్పుడు జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలికే అవకాశముందని రాజకీయ పరిశీలకులు బావిస్తున్నారు.

## గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఉపమాక వెంకన్న ఆలయం..

(నక్కపల్లి , ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం అత్యంత వైభవంగా వేలాదిమంది భక్తులు నడుమ గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. శుక్రవారం తెల్లవారు జాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి రాక మొదలైంది శుక్రవారం ఉదయం కన్నుల వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం నిర్వహించారు. ముందుగా పెద్ద పల్లకిలో శ్రీదేవి ,భూదేవి సమీతుడైన వెంకటేశ్వర స్వామి అలంకరించి ఊరేగింపు నిర్వహించారు మాడ వీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్యాణోత్సవంలో భాగంగా స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ మేరకు క్యూలైన్లో భక్తులు కొండపైనున్న స్వామిని కిందనున్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి రావడంతో దారులన్నీ ఉపమాక వైపే కనిపించాయి. టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక శ్రద్ధతో ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ముందుకు రావడంతో ఊహించిన విధంగా భక్తులు స్వామివారి దర్శించుకోవడానికి తరలివచ్చారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనమైన సంఘటనలు జరగకుండా ఎస్పీ ఆధ్వర్యంలో డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్, సిఐ మురళి తో పాటు సిబ్బంది ఏప్పటికప్పుడు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలిస్తూ భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలక్కుండా చర్యలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా భక్తులను ఆకట్టుకున్నాయి. టీటీడీ నుంచి భక్తుల కోరిక మేరకు తీసుకొచ్చిన 15వేల తిరుపతి లడ్డూలను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా భక్తులకు అందిస్తూ భక్తుల కోరిక మేరకు పంపిణీ చేశారు. కళ్యాణోత్సవాలకు ఊహించిన విధంగా భక్తులు తరలివస్తారని అంచనాలతో సుమారు 40000 మందికి సరిపడే విధంగా హెటిరో సంస్థకు చెందిన ఉద్యోగులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత 20వేల మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు నేరుగా ఆమె చేతుల మీదుగా అందజేశారు. సత్యసాయి భజన మండలి నక్కపల్లి కి చెందిన వారు మజ్జిగ పంపిణీ చేయగా తుని ప్రాంతానికి చెందిన కొంతమంది దాతలు భక్తులకు పులిహార పంపిణీ చేశారు. ఈ విధంగా అనేకమైన సేవా కార్యక్రమాల్లో పలు సంస్థలు కళ్యాణ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు సేవా కార్యక్రమాల అందించేందుకు నిమగ్నిమయ్యారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్, పర్యవేక్షణలో సిఐ మురళి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే చర్యలు చేపట్టారు. పాయకరావుపేట నియోజకవర్గం చెందిన పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

# వైభవంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం









9వ పేజీ తరువాయి ..

వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు మంత్రికి బహూకరించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళ్యాణ వేదిక వద్ద కోలాటం, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన చిన్నారి వెంకట సాయి గాయత్రి చేసిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ నృత్య కళాకారులను మంత్రి అభినందించి సత్కరించారు. మహిళల మధ్య కూర్చొని ప్రదర్శనలు తిలకిస్తూ, చిన్నారులతో ముచ్చటించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. మంత్రి అనిత ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి, మంత్రి క్యూ లైన్ లోకి వెళ్లి స్వయంగా ఆమె మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతంలో 'షోర' ఫెస్ట్ ప్రారంభం

విశాఖపట్నం, ప్రభాతవార్త

యువతలో ప్రతిభను వెలికితీయడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహించే తీరప్రాంత ఉత్సవం "షోర్‌ఫెస్ట"ను శుక్రవారం బాలయోగి కళాప్రాంగణంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాశానికి దోహదపడతాయన్నారు. స్టార్టప్ ఆలోచనలపై విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరి దృష్టి ఆకర్షించింది. కార్యక్రమంలో వివిధ కళాశాలలో విద్యార్థులను ఆహ్వనిస్తూ సంప్రదాయ గీతాలు, నృత్యాలతో పాటు లఘుచిత్రప్రదర్శన సాంకేతిక పోటీలు, వకృతత్వ, వ్యాసరచన, క్రీడా పోటీలను ఈ తీర ప్రాంత ఉత్సవంలో భాగంగా నిర్వహించనున్నట్లు గీతం కేంపస్ లైఫ్ సహయ డీన్ అరుణ్‌కార్తిక్ తెలిపారు. కార్యక్రమంలో గీతం కేంపస్ సెక్యూరిటి డైరక్టర్ కె.మధు, వివిధ కళాశాలల డీన్‌లు, డైరక్టర్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు. మార్చి 1వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుల్లో రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో మొదిటి రోజైన శుక్రవారంనాడు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. గీతంలోని వివిధ వేధికలపై సంగీత, నృత్య కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎయిర్ కార్గో ఎగుమతులను బలోపేతం చేయడమే లక్ష్యం

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, ఎఐఐసిఎల్ఎస్ సమన్వయంతో విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ కార్గో ఎగుమతులను బలోపేతం చేయడానికి భాగస్వామ్య శాఖల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి డా. శేఖర్ బాబు గెడ్డం, ఐఎఫ్ఎస్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ఏపిటిపిసి అధ్యక్షత వహించగా, వి. హనుమ నాయక్, జనరల్ మేనేజర్, ఏపిటిపిసి ఇళయరాజా, మేనేజర్, ఎఐఐసిఎల్ఎస్ పాల్గొన్నారు. విశాఖపట్నాన్ని ప్రముఖ ఎయిర్ కార్గో కేంద్రంగా అభివృద్ధి చేయడానికి భాగస్వామ్య సమన్వయం అవసరమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపిఈడిఎ, ఎంపిఈడిఎ, ఎగుమతి దారులు, లాజిస్టిక్స్ భాగస్వాములు, కస్టమ్స్ అధికారులు, వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. కార్గో సౌకర్యాల మెరుగుదల, కోల్డ్ చెయిన్ మౌలిక సదుపాయాలు, డాక్యుమెంటేషన్ సరళీకరణ, ఎయిర్‌లైన్ కనెక్టివిటీ పెంపు వంటి అంశాలపై పాల్గొన్న వారు తమ సూచనలు తెలియజేశారు. సమావేశంలో అందిన సూచనలను ఎఐఐసిఎల్ఎస్, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ అమలు పరచి, ఎయిర్ కార్గో కార్యకలాపాలను మరింత సరళీకరించి రాష్ట్రం నుంచి ఎగుమతులను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపిటిపిసి ద్వారా కట్టుబడి ఉందని వెల్లడించింది.

## చదువుతోనే ఉన్నతమైన భవిష్యత్‌కు అవకాశాలు

9వ పేజీ తరువాయి ..

ఆరా తీశారు. వసతి గృహాలలోని విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థి దశలో కష్టపడి చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని సంక్షేమ వస్త్ర గృహాల్లో ఉన్న విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవడం ద్వారా వారి తల్లిదండ్రులకు దేశానికి మంచి సేవలు చేయాలని ఉపదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కే రామారావు, సర్వ శిక్ష సర్వ శిక్ష అభియాన్ నరసింహారావు పాల్గొన్నారు.

## నేవీ టీంకి మరో ఐఎన్ఎస్ అంజదిప్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

భారత రక్షణాదళం టీంకి మరో ఆయుధం ఐఎన్ఎస్ అంజదిప్ శుక్రవారం చేరింది. చెన్నైలో ఐఎంఎస్ అంజదిప్ ను ప్రారంభించడం యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ ప్రాజెక్ట్‌లోని నాల్గవ నౌక అయిన ఐఎన్ఎస్ అంజదిప్, చెన్నై పోర్టులో జరిగిన అధికారిక కార్యక్రమంలో భారత నావికాదళంలోకి అధికారికంగా ప్రవేశపెట్టబడింది. ఈ కార్యక్రమానికి సిఎన్ఎస్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని తూర్పు నావికాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వి ఎ డి ఎం సంజయ్ భల్లా నిర్వహించారు సీనియర్ నావికాదళ అధికారులు, పూర్వ అంజనదిప్ మాజీ కమాండింగ్ అధికారులు, గార్డెన్ ప్రతినిధులు కోల్‌కతాలోని షిప్‌బిల్డర్స్ ఇంజనీర్స్ ని చేరుకోండి లార్సెన్ టూబ్రో షిప్‌బిల్డింగ్, కట్టుపల్లి, ఇతర ప్రముఖ పౌర ప్రముఖులతో పాటు హాజరయ్యారు.

## ట్రాఫిక్ సోల్జర్లకు 'ఇరాజ్' భరోసా.. ఉచిత ఆరోగ్య బీమా

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త



నగరంలో ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు సహకరిస్తున్న 30 మంది 'గాజువాక ట్రాఫిక్ సోల్జర్స్'కు స్థానిక ఇరాజ్ ఆస్పత్రి ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి స్ఫూర్తితో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్ చొరవతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం గాజువాక లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఇరాజ్ ఆస్పత్రి ఎండి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రావు బాబు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొని సోల్జర్లకు బీమా పత్రాలను అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ ప్రక్రియలో ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్ నరసింహమూర్తి, బిజినెస్ మేనేజర్ పవన్ రాత్ సహకారం అందించారు. గతేడాది డిసెంబర్ నుంచి పోలీసులతో కలిసి రోడ్లపై విధులు నిర్వహిస్తున్న వీరికి, ఆపద సమయంలో ఈ బీమా అండగా నిలుస్తుందని గాజువాక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్ తెలిపారు.

## నేడు 'గ్రేటర్' చివరి కౌన్సిల్

(ప్రభాతవార్త - విశాఖపట్నం)

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం శనివారం జరగనుంది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరగనున్న ఈ కౌన్సిల్ 37 అజెండా అంశాలపై చర్చించనున్నారు. వివిధ అభివృద్ధి పనులకు, కొందరు ఉద్యోగుల సర్వీస్ సంబంధించిన అంశాలను అజెండాలో చేర్చారు. అయితే ఈ పాలకవర్గానికి ఇదే ఆఖరి కౌన్సిల్ సమావేశం అని తెలుస్తుంది. వచ్చేనెల మార్చి 18వ తేదీకి పాలకవర్గం గడువు ముగియనుంది. కార్పొరేటర్ అంతా మాజీలు కాబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 9న స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో జీవీఎంసీ కి ఎన్నికలు ఉంటాయా లేక విలీన ప్రతిపాదనలతో వాయిదా వేస్తారు అన్నది వేచి చూడాల్సిందే. దీంతో గడిచిన ఐదేళ్లు పాలకవర్గం లో 4 ఏళ్లు వైసిపి అధికారపక్షంగా ఉండగా, ఈ ఏడాది పాటు కూటమి పార్టీల సభ్యులు అధికారపక్షంగా ఉన్నారు. ఒక డిప్యూటీ మేయర్ పదమని జనసేన కు ఇవ్వగా మరో డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానానికి కూటమి పార్టీలు సాహసం చేయలేదు. దీంతో వైసిపి నుంచి డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ ఐదేళ్లు దిగ్విజంగా కొనసాగారనీ చెప్పవచ్చు. అయితే ఈ కౌన్సిల్లో ఎలాంటి వివాదాలు, రగడ , లేకుండా ఐదేళ్ల పాలకవర్గ సభ్యుల పనితీరుపై పొగడ్తలతోనే ముగిస్తారని తెలుస్తోంది.

## ఏయూలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై విద్యాశాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ప్రశాంత విద్య నిలయమైన ఆంధ్ర యూనివర్సిటీలో మత విద్వేషాలు సృష్టించే ఆర్ఎస్ఎస్ అరాచకాలపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చర్యలు తీసుకోవా లని ప్రజా, విద్యార్థి, వామపక్ష, మహిళ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఏయూలో ఆర్ఎస్ఎస్ చేపడుతున్న అరాచకాలకు నిరసనగా ప్రజా, వామపక్ష, మహిళ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడుతూ ఏయూ ప్రశాంత వాతావరణం భగ్నం చేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల వీసీ అనుకూల వైఖరిని వదిలేయాలని కోరారు. ఏయూ విద్యార్థినీలపై అసభ్యకర పోస్టులు ట్రోల్ చేసిన ఆర్ఎస్ఎస్, బిజెపి దుశ్చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఆంధ్ర యూనివర్సిటీలో యూజీసీ 2026 నిబంధనలు అమలుచేయాలన్నారు. విద్యార్థి సమస్యలపై పనిచేస్తూ, సమానత్వం కోసం కృషి చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడులు చేసిన ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ మూకలను అరెస్టు చేసి, వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కలుగజేసుకుని ఆంధ్ర యూనివర్సిటీ ప్రతిష్టను కాపాడాలని కోరారు. యూనివర్సిటీలో మత రాజకీయాలు నశించేలా చేసి, ఏయూలో ప్రశాంత వాతావరణాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, కార్యవర్గ సభ్యులు ఆర్కెఎస్.వి. కుమార్, మహిళా నేతలు పి.మణి, బి. రమణి, కె. కుమారి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహమాన్, కార్యవర్గ సభ్యులు ఎం. మన్మధరావు, జి.రాంబాబు, సి.ఎన్. క్షేత్రపాల్ రెడ్డి, వనజాక్షి, సిపిఐఎంఎల్ (న్యూడెమొక్రసీ) రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, సభ్యులు కె.నిర్మల, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌కి విశాఖలో ఘన స్వాగతం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



మంత్రి నారా లోకేష్ కి శుక్రవారం రాత్రి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. లోకేష్ కు స్వాగతం పలికిన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున వున్నారు. విమానాశ్రయంలో మంత్రి లోకేష్ ను కలవడానికి వచ్చిన కార్యకర్తలు, ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## త్రాగునీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించండి : జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



జీవీఎంసీ పరిధిలోని 98 వార్డులకు గోదావరి, రైవాడ, గోస్తని, తాటిపూడి, మేఘాద్రి గెడ్డ తదితర వనరుల నుండి నీటిని శుద్ధి చేసి విశాఖ నగర ప్రజలకు మున్సిపల్ కొళాయిల ద్వారా నిత్యం సరఫరా చేయడం జరుగుతోందని త్రాగు నీటి వినియోగంలో విశాఖ నగర ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ వివరిస్తూ జివిఎంసి నిత్యం మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అయ్యే నీరు కలుషితం (కాలుష్యం చెందిన) అయితే ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన హానికరం. విరేచనాలు, వాంతులు, జ్వరం వచ్చే అవకాశము ఉన్నదని, కాబట్టి నగర ప్రజలు క్రింది జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా ఎదురు సన్నాహ మహోత్సవం

(నక్కపల్లి, ప్రభాత వార్త)



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా సింహాద్రి ఆచార్యులు ఇంటి వద్ద జరిగిన ఎదురు సన్నాహ మహోత్సవం (కన్యావరుణ సంవాదం) ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవ సందర్భంగా (పెండ్లి మాటల తంతు)ను ప్రముఖ తెలుగు పండితురాలు డాక్టర్ గొట్టుముక్కల గాయత్రిదేవి కళ్ల కు కట్టినట్లుగా వివరించారు. అనంతరం తిరువీధిలో రథోత్సవం, ఆలయ కల్యాణ వేదిక వద్ద అంగరంగ వైభవంగా స్వామి కల్యాణమహోత్సవము జరుగుతుంది. ముందుగా జరిగిన ఎదురు సన్నాహ మహోత్సవ వేడుకలో రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ, జాయింట్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

## విశాఖలో భారీ రికవరీ మేళా

### 45 కేసుల ఛేదన- 76 మంది అరెస్టు -రూ.1.02 కోట్లు చోరీ సొత్తు స్వాధీనం -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో జనవరి నెలలో నమోదైన ఆస్తి సంబం ధిత నేరాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి గణనీయ మైన ఫలితాలు సాధించారు. విశాఖ సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వివరాలు వెల్లడించారు. జనవరి-2026లో నగరంలో మొత్తం 69 ఆస్తి నేరాలు నమోదయ్యాయని తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఈ క్రమంలో 45 కేసులను ఛేదించి, 76 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసుల్లో రూ.39,79,845 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదనంగా, 420 మిస్సింగ్ మొబైల్ ఫోన్లు (రూ.63 లక్షల విలువ)ను కూడా గుర్తించి యజమానులకు అప్పగించినట్లు చెప్పారు. మొత్తం రూ.1,02,79,845 విలువైన ఆస్తి రికవరీ అయినట్లు వెల్లడించారు.

### ఛేదించిన కేసుల వివరాలు

ఛేదించిన 45 కేసుల్లో 2 దోపిడీ కేసులు, 4 పగటిపూట ఇల్లు దోపిడీలు, 5 రాత్రి ఇల్లు దోపిడీలు, 4 స్నాచింగ్, 2 మోటార్ సైకిల్ దొంగతనాలు, 3 వైర్ దొంగతనాలు, 1 జేబుదొంగతనం, 24 సాధారణ దొంగతనాలు ఉన్నాయి.

### చోరీ సొత్తు రికవరీ

378 గ్రాముల బంగారం, 1.08 కిలోల వెండి, రూ.21.37 లక్షల నగదు, 2 మోటార్ సైకిళ్లు, 423 మొబైల్ ఫోన్లు (వాటిలో 420 మిస్సింగ్ ఫోన్లు), సోనీ కెమెరా, 25 దేశీ కోళ్లు, 7 బ్యాలెట్ బాక్సులు స్వాధీనం చేసినట్లు తెలిపారు.

### నేరాల నియంత్రణ చర్యలు

నేరాల నివారణకు భాగంగా జనవరి నెలలో 364 క్రైమ్ అవగాహన సమావేశాలు నిర్వహించామని కమిషనర్ తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించామని చెప్పారు. పగలు, రాత్రి ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నామని, సున్నిత ప్రాంతాల్లో డ్రోన్ పహారా కొనసాగుతోందని పేర్కొన్నారు. మొబైల్ రికవరీలో ముందంజఈ నెలలో 420 మొబైల్ ఫోన్లు రికవరీ చేయగా, ఇప్పటివరకు మొత్తం 9,295 మొబైల్ ఫోన్లు (రూ.13.94 కోట్లు విలువ) తిరిగి అందజేసినట్లు తెలిపారు. పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్ల కోసం ప్రజలు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.పోలీసు బృందాల కృషి, నిరంతర పహారా వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కమిషనర్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. ఈ సమావేశంలో క్రైమ్ సిటీ లతా మాధురి, ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, క్రైమ్ విభాగ అధికారులు పాల్గొన్నారు

## గీతంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాఖపట్నం - ప్రభాతవార్త




జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం (బార్క్) శాస్త్ర వేత్త ప్రొఫెసర్ ఎస్.సంతోష్ కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని సర్ సివిరామన్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన కేన్సర్ రేడియో థెరిపి అనే అంశంపై ప్రసంగించారు. సైన్స్ కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతోందని విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. శాస్త్ర విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత కాలంలో వివిధ విభాగాల మధ్య సంయుక్త అధ్యయనాలు అవసరం అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడంలో వెనకడుగు వేయరాదన్నారు. పరిశోధన, అభివృద్ధి, ఫలితాలను సమాజానికి బదలాయించడంలో మరింత శక్తివంతంగా కృషి చేయాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ మాట్లాడుతూ గీతంలో సైన్స్ పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, దాదాపు రూ.100 కోట్లతో అధునాతన ప్రయోగశాలలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం డీన్ ప్రొఫెసర్ ఎస్.అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పరిశోధనలు జరపడానికి పెద్దపెద్ద ప్రయోగశాలలు, నిధులు అవసరం లేదని సర్ సి.వి.రామన్ నిరూపించారని తెలిపారు. చుట్టూ ఉన్న సమాజం, ప్రకృతి, ప్రపంచంలోని ప్రతి అంశాన్ని పరిశోధన వస్తువు కింద తీసుకుని అన్వేషణ జరిపితే మంచి శాస్త్రవేత్తలుగా మారవచ్చునన్నారు. వివిధ విభాగా అధిపతులు, శాస్త్రవేత్తలు, సీనియర్ ప్రొఫెసర్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విబీజీ రాంజీ పథకం వల్ల ప్రజలకు బహుళ ప్రయోజనాలు

పద్మనాభం, ఫిబ్రవరి 27 ,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన విబీజీ రామ్ జీ పథకం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలగనున్నాయని ఎండిఒ కె నగేష్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పథకం పనితీరుపై ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.జల సంరక్షణ పనులలో గ్రామాలకు నీటి కొరత లేకుండా చూడడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా గ్రామాలలో సౌకర్యాలు మెరుగుపరచడం, జీవనోపాధి కల్పించే పనులలో భాగంగా గ్రామ ప్రజలకు దర్ఘకాలిక ఆదాయం, ప్రకృతి వైపరీత్యాల నివారణ పనులలో భాగంగా విపత్తుల నుండి గ్రామాలను రక్షించడంలో అనేక ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. అలాగే ఈ పథకం నిధులు సుమారు ఏడు కోట్ల రూపాయలతో పలు గ్రామాలలో చేపట్టిన సి సి,బి టి రోడ్లును మార్చికి పూర్తి చేయాలని ఆయన నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో విబిజీ రామ్ జీ పి ఒ, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 9 నుండి తునివలస గ్రామ దేవత బంగారమ్మ తల్లి ఉత్సవాలు

పద్మనాభం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలో తునివలస గ్రామంలో కొలువుదీరిన బంగారమ్మ తల్లి గ్రామదేవత ఉత్సవాలు మార్చి 9 నుండి 11 వరకు జరగనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. 9న తొలేళ్లు, పదిన రాత్రి అనుపోత్సవం జరగనున్నాయి. విజయనగరం, సింహాచలం రోడ్డ పక్కనే అమ్మవారి గుడి ఉండడం వల్ల మూడు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయడంలో ఉత్సవ కమిటీ సభ్యులు నిమగ్నమై ఉన్నారు. ప్రతి సంవత్సరం పాల్గున మాసపౌర్ణమి దగ్గరలో ఈ ఉత్సవం జరగడం ఇక్కడ ఆనవాయితీ. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు పేరొందడంతో భక్తులు బారీగా తరలిరానున్నారు.

## 60వ వార్డులో 'ఫ్రైడే - డ్రైడే'..

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త




పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను తరిమికొట్టవచ్చని వెస్ట్ జోన్ మలేరియా ఇన్‌స్పెక్టర్ డి. రవికుమార్ అన్నారు. శుక్రవారం జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురంలో నిర్వహించిన 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ సూర్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉరుకూటి సతీష్ యాదవ్‌తో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పించారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ట్యాంకులు, కుండీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని, పైపుల లీకేజీలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణ స్పందనతో ఒడిశా బాలుడు కుటుంబానికి అప్పగింత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఒడిశా లోని గంజాం జిల్లాకు చెందిన 12 ఏళ్ల బాలుడు ఇంటి నుండి వెళ్లిపోయిన ఘటనలో, పెందుర్తి పోలీస్ స్టేషన్ పోలీసులు అప్రమత్తం గా స్పందించి బాలుడిని రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఫిబ్రవరి 26న ఉద యం ఆటకు వెళ్లిన బాలుడు తిరిగి రాకపోవ డంతో కుటుంబ సభ్యులు ఒడిశా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో పెందుర్తి పరిధిలో సంరక్షణ లేకుండా తిరుగుతున్న బాలుడిని గుర్తించిన పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చి విచారిం చారు. ఒడిశాలో మిస్సింగ్ కేసు నమోదైన విషయం తెలుసుకుని సంబంధిత పోలీసులకు సమాచారం ఇచ్చారు.బంధువులు వచ్చి ధృవీకరించుకున్న అనంతరం బాలుడిని సురక్షితంగా అప్పగించారు. ఇంట్లో మందలించడంతో కోపంగా బయటకు వచ్చినట్లు విచారణలో తెలిసింది. పెందుర్తి పోలీసులు చూపిన చొరవ కారణంగా బాలుడు తల్లిదండ్రులు చెంతకు చేరడంతో పెందుర్తి పోలీసులకు ప్రశంసలు వెల్లువెత్తాయి..

## శ్రీవారి లడ్డూపై కల్తీ నీడ.. దోషులను నడిరోడ్డుపై నిలబెట్టాలి!

### -గాజువాక తెలుగు మహిళా నేతల ధ్వజం



గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, తిరుమల వేంకటేశ్వర స్వామి పవిత్ర ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అపవిత్రం చేసిన మూర్ఖులను ప్రజాక్షేత్రంలో నిలబెట్టి బుద్ధి చెప్పాలని గాజువాక నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కనక భవానీ డిమాండ్ చేశారు. పాత గాజువాక లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె వైకాపా తీరుపై నిప్పులు చెరి గారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీ జరిగిందని తేలడం అత్యంత ఘోరమని ఆమె మండిపడ్డారు. "భక్తుల సెంటిమెంట్‌తో ఆడుకున్న ఈ నీచమైన చర్య వెనుక ఆ పార్టీకి చెందిన బడా నేతల హస్తం ఉందన్నది జగమెరిగిన సత్యం" అని భవానీ ధ్వజమెత్తారు. స్వామివారి ప్రసాదాన్ని కూడా వ్యాపార వస్తువుగా మార్చేసిన వీరికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారిని సమాజం ముందు దోషులుగా నిలబెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమలను అవినీతి అడ్డాగా మార్చిన పాపంలో భాగస్వాములైన వారందరికీ తగిన శాస్తి జరగాల్సిందేనన్నారు. తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి లాక్కోజు దేవి, అధికార ప్రతినిధి నమ్మి పుష్పలత, ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, గుర్రాల రుక్మిణి, నాగోతు భార్గవి, సుంకర స్వాతి, సంతోషి కుమారి యాదవ్, సంజీవి, గుర్రం సుబ్బలక్ష్మి పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## 24 గంటల్లో చోరీ మిస్టరీ ఛేదింపు

### దర్యాప్తులో దుమ్మురేపిన దువ్వాడ క్రైమ్ పోలీసులు -బెయిల్‌పై బయటికి... మళ్లీ చోరీకి పాల్పడ్డ నిందితుడు -సీసీ ఆధారాలతో పాత నేరస్తుడి అరెస్ట్ -270 గ్రా. బంగారం, 250 గ్రా. వెండి స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ సిటీ పరిధిలో రాత్రి వేళ ఇంటి తాళాలు పగులగొట్టి భారీగా బంగారం, వెండి ఆభరణాలు దొంగిలించిన ఘటనను దువ్వాడ క్రైమ్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదిం చారు. సుందరయ్య కాలనీ, గాజువాకకు చెందిన మల్లారెడ్డి వెంకటేష్ అలియాస్ కళ్ల అలియాస్ మల్లారెడ్డి (34)ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు 270 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలను శుక్రవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భారీ రికవరీ మేళా సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి తెలియజేశారు.

### యాత్ర నుంచి వచ్చేసరికి షాక్

ఫిర్యాదుదారుడు సుగన్ చంద్ర గుప్తా (65), విశాఖ స్టీల్ ప్లాంట్‌లో రిటైర్డ్ జనరల్ మేనేజర్. ఆయన భార్యతో కలిసి 15వ తేదీన బెనారస్ (కాశీ)కు తీర్థయాత్రకు వెళ్లి 24వ తేదీ ఉదయం ఇంటికి చేరుకున్నారు. ఇంటి ప్రధాన గేటు సక్రమంగా ఉన్నప్పటికీ, గ్రిల్ గేటు, ప్రధాన ద్వారం, బెడ్‌రూమ్ తలుపుల తాళాలు పగులగొట్టబడి ఉండటం గమనించారు. అల్మిరా తాళాలు విరగ్గొట్టి అందులోని బంగారం సుమారు 300 గ్రాములు, వెండి సుమారు 250 గ్రాములు (21 నాణేలు) దొంగిలించబడినట్లు గుర్తించారు. వెంటనే దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

### ప్రత్యేక బృందాల దర్యాప్తు

దక్షిణ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, డీసీపీ (క్రైమ్స్) కె. లతామాధురి ఆదేశాల మేరకు ఏసీపీ ఎ. నరసింహమూర్తి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. నేరస్థలం వద్ద సేకరించిన సాంకేతిక ఆధారాల ఆధారంగా పాత నేరస్తుడైన మల్లారెడ్డి వెంకటేష్‌ను గుర్తించారు.

### అరెస్ట్ - రికవరీ

26వ తేదీ సాయంత్రం అగనంపూడి వద్ద మనప్పురం ఫైనాన్స్ సమీపంలో నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి చోరీకి సంబంధించిన 270 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. గాజువాక పరిధిలో జరిగిన రెండు ద్విచక్ర వాహనాల దొంగతనాలను కూడా ఛేధించారు. నేరానికి ఉపయోగించిన పనిముట్లను కూడా పోలీసులు రికవరీ చేశారు.దొంగిలించిన బంగారంలో ఒక నెక్లెస్, ఒక నల్లపూసల గొలుసును మధురవాడలోని వ్యక్తికి ఇచ్చి తాకట్టు పెట్టమని చెప్పినట్లు విచారణలో తెలిసింది. వాటి రికవరీ కోసం చర్యలు కొనసాగుతున్నాయి.

### 40 కేసుల్లో నిందితుడు

నిందితుడిపై ఇప్పటికే సుమారు 40 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గాజువాక పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ కూడా ఉంది. 2024లో దువ్వాడ ప్రాంతంలో జరిగిన చోరీ కేసులో రిమాండ్‌కు వెళ్లి, ఇటీవల బెయిల్‌పై బయటికి వచ్చాడు. చెడు అలవాట్లు, వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మళ్లీ నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.

### సీసీ కెమెరాలకు ఏర్పాటు చేసుకోండి : సీపీ శంఖబ్రత బాగ్చి

ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలనీ సీపీ శంఖబ్రత బాగ్చి ప్రజలకు సూచించారు. బంగారం, నగదు ఇళ్లలో నిల్వ చేయరాదన్నారంఅనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రయాణాల సమయంలో స్థానిక పోలీసులకు తెలియజేస్తే గస్తీ పెంచుతామని తెలిపారు. ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను నివారించవచ్చని సూచించారు.

## మందుబాబులకు 'ట్రాఫిక్' షాక్..

### ముగ్గురికి జైలు శిక్ష! -మద్యం తాగి వాహనం నడిపితే కటకటాలే -గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త




మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రాణాలతో చెలగాటమాడుతున్న మందుబాబులకు కోర్టు గట్టి గుణపాఠం చెప్పింది. గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఆరుగురిని శుక్రవారం విశాఖలోని ఆరో అదనపు ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి కె. సత్య నాగ బాల వర ప్రసాద్ నిందితులకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించారు. మద్యం సేవించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి సరైన పత్రాలు లేని ముగ్గురికి కోర్టు జైలు శిక్ష ఖరారు చేసింది. లంకిరెడ్డి గణేశ్ (ఆటో డ్రైవర్)కు 34 రోజుల సాధారణ జైలు శిక్ష, మరీదు సుబ్బారావు (లారీ డ్రైవర్)కు 20 రోజుల సాధారణ జైలు శిక్ష, బోయ చంద్ర శేఖర్ (లారీ డ్రైవర్)కు 10 రోజుల జైలు శిక్షతో పాటు రూ. 10 వేల జరిమానా విధించారు. పత్రాలు సవ్యంగా ఉన్నప్పటికీ, మద్యం తాగి వాహనం నడిపినందుకు గాను ద్విచక్ర వాహనదారులు వి.ఎస్. శ్రీనివాస్, పి. ఆదినారాయణ, టి.ఎన్. చిరంజీవిలకు తలా రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు. మొత్తంగా ఆరుగురు నిందితుల నుంచి రూ. 40 వేల జరిమానా వసూలైంది. ఈ సందర్భంగా గాజువాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

## 58వ వార్డులో దోమల నివారణకు 'ఫాగింగ్'..




గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా 58వ వార్డు శ్రీహరిపురంలో మలేరియా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా ఫాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గులిగిందాల లావణ్య, మలేరియా ఇన్‌స్పెక్టర్ రవి స్వయంగా పాల్గొని పర్యవేక్షిం చారు. వార్డులోని ప్రతి గల్లీలోనూ దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టడం ద్వారానే అనారోగ్యాల బారి నుండి తప్పించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో మలేరియా సిబ్బంది మరియు వార్డు సచివాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గాయపడి చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

ఆనందపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని తర్లువాడ పంచాయితి పక్కుర్తివాని పాలెం గ్రామానికి చెందిన ఓ వృద్దురాలు అగ్ని ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్టు సిఐ వాసు నాయుడు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 21న రోమాల నరసమ్మ (80) అనే వృద్ధురాలు ఇంట్లో వంట చేస్తుండగా చీరకు నిప్పంటుకొని తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు ఆమెను చికిత్సకోసం కేజిహెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తరలించి సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో మహిళా హెడ్ కానిస్టేబుల్ గౌరమ్మ దర్యాప్తు చేస్తున్నారు.

## మెడీ కవర్‌లో విజయవంతంగా క్లిష్టమైన ముందస్తు శిశువు ప్రసవం



ఆరిలోవ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మెడికవర్ హాస్పిటల్స్ విమెన్ చైల్డ్ ఆసుపత్రిలో ఆసుపత్రి వైద్యులు అరుదైన అత్యంత క్లిష్టమైన ముందస్తు ప్రసవ శిశువుకు ప్రసవం చేశారు. జన్యుపరమైన పూర్తి హార్ట్ బ్లాక్ కేసును విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోనాటాలజిస్టు డా.సాయి సునీల్ కిషోర్ మాట్లాడుతూ 29 వారాల గర్భధారణలో పుట్టిన ముందస్తు శిశువుకు సంపూర్ణ జన్యుపరమైన హార్ట్ బ్లాక్ నిర్ధారణ జరిగిందన్నారు. ఇది గర్భంలోనే గుండె చప్పుళ్లను నియంత్రించే సంకేతాలు తీవ్రంగా దెబ్బతినే అరుదైన పరిస్థితిగా పేర్కొన్నారు.ఈ సమస్య తల్లి ఆటోఇమ్యూన్ వ్యాధి తో సంబంధం కలిగి ఉందని తెలిపారు.తద్వారా గుండె వైఫల్యం, హైడ్రోప్స్, ఆకస్మిక గుండె సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. శిశువు ఎల్ఎస్‌సీఎస్ ద్వారా ముందస్తుగా జన్మించి, వెంటనే ఎన్ఐసీయూకు తరలించబడిందని తెలిపారు. పుట్టిన తర్వాత బ్రాడీకార్డియా (తక్కువ గుండె స్పందన రేటు) కనిపించడంతో శిశువును ఎన్ఐసీయూలో నిరంతర పర్యవేక్షణలో ఉంచడం జరిగిందని తెలియజేసారు. నియోనాటాల జిస్టులు, పిల్లల హృదయ నిపుణులు అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో శిశువు విజయవంతం గా ప్రసవం జరిగిందన్నారు. అనంతరం ఐసోప్రెనలైన్,ఇతర ఔషధాల సహాయంతో గుండె స్పందనను విజయవంతంగా స్థిరపరిచామన్నారు.ముందస్తు పుట్టుక, శ్వాసకోశ ఇబ్బందులు, తీవ్రమైన గుండె పనితీరు లోపం వంటి అనేక సవాళ్లను సమర్థవంతంగా నిర్వహించామని,శిశువు 14 రోజులు వెంటిలేటర్ సహాయంతో ఉండి, తరువాత ఒక వారం ఆక్సిజన్ మద్దతు పొందిందన్నారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్యంగా ఉందని హార్ట్ బ్లాక్ నియంత్రణకు మెడిటేషన్ ఇచ్చి డిశ్చార్జ్ చేసినట్లు తెలియజేసారు.

## ఏకీకృత కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

### అధికారులకు మండల ఇంచార్జ్ ఆదేశం

ఆనందపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెపట్టిన ఏకీకృత కుటుంభం సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని స్వర్ణ గ్రామా ల జిల్లా ఇంచార్జి అధికారి ఉషారాణి ఆదేశిం చారు. ఆమె శు క్రవారం వేములవలస, ఆనందపురం, వెల్లంకి స్వర్ణ గ్రామాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రికార్డు నిర్వహణ, బయోమెట్రిక్ హాజరు, ఏకీకృత కుటుంభ సర్వే, పి4 లబ్ధిదారులు, అక్షర ఆంధ్ర కార్యక్రమం పై సమీక్ష చేశారు. స్వర్ణ గ్రామ సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారులు, మండల స్వర్ణ గ్రామ అధికారి జిఏవి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## గాజువాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ శంఖబ్రత బాగ్చి



### పరిశుభ్రత, పెండింగ్ కేసులపై కఠిన ఆదేశాలు

విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త

నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి శుక్రవారం గాజువాక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సంద ర్శించారు. స్టేషన్ పరిసరాలను నిశితంగా పరిశీలించిన ఆయన పరిశు భ్రత, కేసుల పరిష్కా రం, సిబ్బంది పనితీరుపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా వెంటనే శు భ్రపరచాలని, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టేషన్‌లో తగిన సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్క రించాలని, రిజిస్టర్లు సకాలంలో నవీకరించాలన్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి, వారికి మర్యాద పూర్వకంగా స్పందించాలని సూచించారు. వారి సమస్యలను కూర్చోబెట్టి వినడం, పారదర్శకంగా విచారణ చేసి వేగంగా పరిష్కరించడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, గంజాయి రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి విక్రేత కూడా ఉండకూడదని హెచ్చరించారు. విధుల్లో అధికార దుర్విని యోగం లేదా నిర్లక్ష్యం తలెత్తితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక జారీ చేశారు.

## ఘనంగా పదవీ విరమణ సన్మానోత్సవం

గాజువాక,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త



స్థానిక 68వ వార్డు రోజా ఫంక్షన్ హాల్‌లో శు క్రవారం పదవీ విరమణ పొందిన వివిధ శాఖల అధికారులకు ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. గుడివాడ అప్పన్న మెమోరి యల్ ట్రస్ట్ చైర్మన్, వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యుడు గుడివాడ అప్పలరామ మూర్తి ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. జి.శ్యామలరావు (ఎస్ఐ), కె.సంజీవ రావు (స్టీల్ ప్లాంట్), కె.తేజభాస్కరరావు (జేఏఓ), ఇ. వెంకట శ్రీనివాస రావు (జీవీఎంసీ సూపరింటెండెంట్) దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అప్పలరామమూర్తి మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ కేవలం విధి నిర్వహణకు ముగింపు మాత్రమేనని, వారి అనుభవం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్పొరేటర్ గుడివాడ అనూష, లతీష్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వైభంతో అనంతపద్మనాభస్వామి కళ్యాణ వైభోగం

పద్మనాభం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



పద్మనాభం దివ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి తిరు వార్షిక కళ్యాణం మహోత్సవంను శు క్రవారం రాత్రి ఆలయ ఈఒపిఎల్ఎన్ రాజు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించారు. ప్రతి సంవ త్సరం పాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు స్వామి కళ్యాణం జరగడం ఆనవాయితీ.అయితే సీతారామాంజ నేయ స్వామి అర్చక బృందం స్వామివారిని,అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి విశేష పూజలు చేసారు. రాత్రి ధ్వజస్తంభం వద్ద అర్చకులు ద్వజపటంను ఎగురవేసారు. గ్రామ బలిహరణ తరువాత స్వామివారిని, భూదేవి శ్రీదేవిలను వేర్వేరు పల్లకీలలో తీసుకెళ్లి గ్రామరాజ వీధిలో ఎదుర సన్నాహాలు నిర్వహించారు. అనంతరం ఇరువైపుల పెళ్లి పెద్దలు కట్నకానుకులు మాట్లాడుతూ స్వామివారికి వరకట్నంగా మూడు వేల ఎకరాల భూముని ఇస్తానని చెప్పడంతో పెళ్లినిశ్చమైంది. దీంతో కుంతీమాధవస్వామి ఆలయంలో పూలమాలలు, అరటి చెట్లు, మామిడి తోరణాలతో అలంకరించిన పెళ్లిపందరిలో పట్టువస్త్రాలు,సుగంద ద్రవ్యాలతో అలంరించిన స్వామివారిని భూదేవి,శ్రీదేవిలను వేంచేయించారు.అర్చకులు వేదమంత్రాలు, సన్నాయి, మేళాలతో కళ్యాణంను జరిపించారు. ఎంపీపీ రాంబాబు, ఎంపిటిసీ లక్ష్మి,నాయకలు లక్ష్మణరావు, తాలాడ పద్మనాభం,ఎర్రినాయుడు, బి.సత్యనారాయణ, బి సన్యాసినాయుడు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణలో విశాఖ పరిశుభ్ర స్థాయి ప్రధమ స్థానానికి సినీతారల మద్దతు



### జీవీఎంసీ అదనపు కమీషనర్ పి.నల్లనయ్య

విశాఖపట్నం ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగర స్థాయిని ఎప్పుడు నిలబెట్టుకుంటుందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో కూడా ప్రధమ స్థానం పొందేందుకు జివిఎంసి ప్రజల సహకారంతో నిత్యం కృషి చేస్తుందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో విశాఖ నగరం ప్రధమ స్థానం పొందేందుకు సినీతారల మద్దతు పలకడం స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ అదనపు కమీషనర్ పి.నల్లనయ్య శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28, మార్చ్ 1న విశాఖ నగరం ఎసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియం లో సినితారల క్రికెట్ మ్యాచ్ జరుగుచున్న సందర్భంగా శుక్రవారం సినితారలు శ్రీకాంత్, తరుణ్, సుదీర్ బాబు, ఓంకార్ తదితరులు ఒక ప్రముఖ హోటల్ లో జరిగిన పత్రికా సమావేశం లో విశాఖ నగరం దేశంలోనే స్వచ్ఛ సర్వేక్షన్ లో పరిశుభ్ర నగర పోటీలలో ప్రధమ స్థానం పొందేందుకు "ఐ సపోర్ట్ వైజాగ్" అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ వారి మద్దతును తెలుపుతూ విశాఖ నగర ప్రజలందరూ కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వ్యర్థాలను విభజించి జివిఎంసి వాహనాలకు అందించాలని విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దేందుకు సహకరించాలని సందేశాన్ని ఇవ్వడం జివిఎంసి కి సహకరించడం అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని అదనపు కమీషనర్ తెలిపారు. విశాఖ నగర ప్రజలు జరుగబోయే స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కు సహకరిస్తూ విశాఖ నగర పరిశుభ్రత పై, వ్యర్థాల విభజన పై, తదితర వాటిపై తమ అమూల్యమైన అభిప్రాయాలను సర్వే బృందాలకు తెలిపి విశాఖ నగర అభివృద్ధి కి సహకరించాలని నగర ప్రజలకు అదనపు కమీషనర్ విజ్ఞప్తి చేసారు.

## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 15 వినతులు

### జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 15 వినతులు స్వీకరించ డమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శు క్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 15 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 01, ఈస్ట్ జోన్ కు 05, సౌత్ జోన్ కు 02, నార్త్ జోన్ కు 04, పెందుర్తి జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు.

ong-12_ong-12.qxd 2/28/2026 12:03 AM Page 1



## మోడల్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో విద్యార్థిని కె ఖ్యాతిమణి

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 27 ప్రభాత వార్త)



ఎస్.రాయవరం మండల స్థాయిలో నిర్వహించిన శీసీ మోడల్ టెస్ట్ లో వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన ప్రతిభావంతమైన విద్యార్థిని కె. ఖ్యాతి మణి అత్యధిక మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బత్తుల శ్రీనివాస రావు మాట్లాడుతూ.. విద్యార్థిని కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వెలగా అప్పారావు విద్యార్థినిని అభినందించారు.భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రతి పోటీలోనూ ప్రతిభ కనబరుస్తున్నారని, ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## బకొప్పాక బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం

అనకాపల్లి ఫిబ్రవరి 27 :(ప్రభాత వార్త)

అనకాపల్లి, గాజువాక మార్గంలో కొప్పాక బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామ వీఆర్ఓ యాదల అప్పారావు పట్టణ పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు డి.ఎస్.పి ఎం శ్రావణి, పట్టణ సీఐ జి ప్రేమ కుమార్, ఎస్సై డి శ్రీనివాసరావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. సుమారుగా 45 నుంచి 50 సంవత్సరాలు ఉండవచ్చునని, మృతుడి యొక్క పోలికలు గుర్తించడానికి వీలు లేకుండా ఉండడంతో మృతుని వివరాలు తెలుసుకొనేందుకు తగిన ఆధారాలు దొరకకపోవడంతో జిల్లా క్లూస్ టీం సభ్యుల సహాయంతో మృతదేహాన్ని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణ పోస్టుమార్టం నిర్వహించి మృతుని ఒంటిపై ఎటువంటి గాయాలు లేవని వైద్యులు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. అనుమానస్పద మృతుడిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డి.ఎస్.పి ఎం శ్రావణి తెలిపారు. మృతుడు ధరించిన దుస్తులు ఆకుపచ్చ రంగు హాఫ్ హాండ్స్ నెక్ టీషర్టు, నలుపు రంగు కాటన్ షర్టు , మెడలో స్కై బ్లూ కలర్ పూసల దండ, బ్లాక్ కలర్ ప్లాస్టిక్ టైప్ రింగ్ కుడి చేతికి ధరించి ఉందన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి - తహసిల్దార్ లక్ష్మీ

బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ ల హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన సమస్యల పరిష్కారం కొరకు ప్రతినెల చివరి రోజున మండల స్థాయిలో సివిల్స్ డే (పౌర హక్కుల దినం) నిర్వహించడంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రం బుచ్చయ్యపేట గ్రామంలో మండల తాసిల్దార్ ఎం లక్ష్మీ అధ్యక్షతన సివిల్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో వివక్షత నిర్మూలన కొరకు ఎస్సీ ఎస్టీలు తెలుసుకోవలసిన చట్టాలు వారి హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్ నారాయణ, గ్రామ సర్పంచ్ సుంకర లక్ష్మి, డిసిసిబి డైరెక్టర్ దొంకిన అప్పల నాయుడు, డీవీఎంసీ నెంబర్స్ అప్పారావు, జయశ్రీ తో పాటు గ్రామాభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి తోడుగా పూర్వపు పదవ తరగతి మిత్రులు

ఎలమంచిలి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని అకాల మరణం చెందిన మాబు సుభాని కుటుంబ సభ్యులకు తోడుగా పూర్వపు పదవ తరగతి మిత్రులందరూ కలిసి మాబు కుమార్తె పేరిట మీద 30 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి వాటి పత్రాలను వారి కుటుంబ సభ్యులు శుక్రవారం అందజేశారు. పూర్వపు పదవ తరగతి మిత్రులు తమ మిత్రుడైన మాబు అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులకు కొంత మేరకు తోడుగా ఉండడానికే ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశామని తెలిపారు. మిత్రుని కుటుంబానికి అండగా ఉండడం తో చుట్టుపక్క ప్రాంతం వారు హర్షం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

- జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి. అప్పారావు

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త )



మండల కేంద్రమైన ఎస్ రాయవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ను శుక్రవారం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అనుగుణంగా విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చూసుకోవాలని విద్యార్థుల సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. వీరికి పలు సూచనలు సలహాలు సూచించారు. పాఠశాలప్రధానోపాధ్యాయుల వీసం ప్రసాద్ విద్యార్థులకు సాయంత్రం వేళల్లో విద్యార్థులకు స్నాక్స్ అందజేయడం అభినందనీయమన్నారు.ఎస్ఎఫ్ఐ వారి ఆధ్వ ర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు ప్రజ్ఞ వికాసం పరీక్ష పోటీల్లో పాఠశాల నుండి కే శశిశ్రీ రెండో స్థానంలో సంపాదించుకోవడం ఉపాధ్యాయులకు విద్యార్థులకు మంచి గుర్తింపువచ్చిందన్నారు. శశి శ్రీ విద్యార్థిని అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాదిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రాంబిల్లిలో నారా లోకేష్ పర్యటన

(రాంబిల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)



రాంబిల్లి లో మెగా ఔషధ తయారీ పరిశ్రమకు భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి, జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ కు నాన్ సెజ్ లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే, రాంబిల్లి మండలం జడ్. చింతువా రెవెన్యూ పరిధిలో సీతపాలెం వద్ద నిర్మించనున్న ఔషధ పరిశ్రమ భూమి పూజ కార్యక్రమానికి నేడు ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వస్తున్న సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు, భూమి పూజ నిర్వహించే ప్రాంతం, సభా ప్రాంగణాన్ని ఈరోజు అదనపు ఎస్పి (అడ్మిన్) దేవప్రసాద్ మరియు పరవాడ డిఎస్పి మోహన్ రావు స్థలాన్ని సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు, పార్కింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, విఐపి మార్గాలు, వేదిక భద్రత, ప్రజల రాకపోకలు వంటి అంశాలపై నిర్వాహకులతో చర్చించారు, ప్రముఖులు హాజరయ్యే ఈ కార్యక్రమానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు, అవసరమైనచోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఉన్నతాధికారులు కు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక సీఐ సిహెచ్ నర్సింగరావు, ఎస్సై బి. నాగేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ.!

(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త)



ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలకు వచ్చిన భక్తులకు నక్కపల్లి భజన మండలి ఆధ్వ ర్యంలో శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీచేశారు. పలువురు రాజ కీయ ప్రముఖులు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.

## నూకాంబికా దేవాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన రాంకీ

అనకాపల్లి,పిబ్రవరి27: (ప్రభాత వార్త)



ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ నిర్మాణ పనులను, అనకాపల్లి జనసేన జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ గురువారం పర్యవేక్షించారు. వచ్చే మార్చి 8 న పునః ప్రారంభం కానున్న సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న శ్రీ అమ్మవారి దేవాలయం పనులను, అమ్మవారి నూతన దేవాలయ ప్రారం భోత్సవంకు చేపట్టాల్సిన పనులను త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్ , జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, పట్టణ ట్రాఫిక్ సిఐ వెంకట్ నారాయణ,ధర్మకర్తలు, దేవస్థాన సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విబి రాం జీ పథకంతో శక్తివంతమైన నిరుద్యోగ భృతి

గొలుగొండ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ను విబి రాం జీ గా పేరు మార్పు చేసి ఉపాధిలో 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నట్లు ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పథకం ను విబి రామ్ జీ మార్పి మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని అన్నారు. ఈ పథకం ద్వారా 125 దినాలతోపాటు శక్తివంతమైన నిరుద్యోగ భృతి, గ్రామీణ మౌలిక ప్రణాళిక,కొత్త వారికి ఉపాధి అవకాశాలు తక్షణం కల్పించే అవకాశం కూడా ఉందని స్పష్టం చేశారు. అలాగే పనిలో భద్రత, సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకొని కొత్త పథకంగా అమల్లోకి వస్తుందన్నారు. నీటి భద్రత, సామాజిక మౌలిక వసతులు, మొదలగు అంశాలను తీసుకొని 125 రోజులు పని దినాలు ప్రతి ఒక్క శ్రామికుడికి కల్పిస్తుందని అన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని శ్రమ శక్తి సంఘాలు ఇటు అమల కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సూర్యప్రభ, మండల పరిషత్ ఏవో మహేశ్వర రావు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను పరిశీలించిన డీఎస్పీ శ్రీనివాస్.!

(నక్కపల్లి, ప్రభాత వార్త)



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా ఎక్కడ ఇటువంటి సంఘటనలు ఎదురైన యుద్ధ ప్రాతిపదికన వాటిని తెలుసుకొని అప్రమత్తం అయ్యేందుకు ఆలయ ప్రాంగణంలో సీఐ జురెడ్డి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు అన్ని దారులు పరిశీలిస్తూ సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు. ఆయనతోపాటు సిఐలు రామకృష్ణ ,అప్పన్న ,ఎస్సై లు సన్నీ బాబు, సాహిబా అంజుమ్‌లు ఉన్నారు.

## ప్రధాన మార్గాల్లో జాతీయ జెండా రంగులో విద్యుత్ కాంతులు

అనకాపల్లి ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)



అనకాపల్లి పట్టణంతోపాటు జాతీయ రహదారిలో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటుచేసిన జాతీయ జెండా మూడు రంగుల విద్యుత్ కాంతులు పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. అనకాపల్లి పట్టణం సుందరీకరణ భాగంగా నేషనల్ హైవే బైపాస్ రింగ్ జంక్షన్ వద్ద నుంచి శారద నది వంతెన వరకు నేషనల్ హైవే పూడిమడక జంక్షన్ వద్ద నుంచి గుండాల జంక్షన్ వరకు సుమారు 265 రోడ్ సెంటర్ వీధి లైట్స్ కు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు జీవీఎంసీ వారు ఎల్ఈడి రోప్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ ఈ లైటింగ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీలి బాబు జీవీఎంసీ జోనల్ కమిషన్ చక్రవర్తి, పట్టణ ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ జీవీఎంసీ అధికారులు, వార్డ్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## మంత్రి పర్యటన గుంతలు పూడ్చివేత, దీపాలు పునరుద్ధరణ

(రాంబిల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ యువనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాంబిల్లి పర్యటన నేపథ్యంలో ఏపీఐఐసీ అధికారులు మేల్కొన్నారు, సెజ్ కంపెనీలకు వెళ్లే ప్రధాన మార్గంలో గుంతలను పూడ్చుతున్నారు, రహదారులపై ఏర్పాటుచేసిన వెలగని దీపాలను పునరుద్ధరిస్తున్నారు, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో పాటుగా ఫార్మ, రసాయన పరిశ్రమలు 210 వరకు ఉన్నాయి, ఇవి కాకుండా రాంబిల్లి మండలం పరిధిలో 6 ప్రముఖ కంపెనీలు ఏర్పాటుకు భూములు కేటాయించారు, సీతపాలెం వద్ద బ్లూ జెట్ కంపెనీ భూమి పూజకు మంత్రి లోకేష్ వస్తుండడంతో సెజ్ ప్రధాన రహదారులపై గుంతలను శుక్రవారం పూడ్చే పనులు చేపట్టారు, అలాగే కొంతకాలంగా సెజ్ రహదారులపై వెలగని విద్యుత్ దీపాలను పునరుద్ధరిస్తున్నారు, మంత్రి పర్యటన నేపథ్యంలో రహదారులపై గుంతలు పూడ్చి, వెలగని దీపాలను పునరుద్ధరించడంతో కంపెనీల్లో పని చేసే కార్మికులు, నిర్వాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

- జిల్లాలో 2,53,987 మందికి రూ.107.67 కోట్లు విడుదల

అనకాపల్లి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)

వచ్చే నెల 1వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయానుసారం ఈ నెల 28వ తేదీననే శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మార్చి నెలకు సంబంధించి జిల్లాలో మొత్తం 2,53,987 మంది లబ్ధిదారులకు రూ.107,67,95,000 పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అనకాపల్లి జోన్‌తో పాటు రెండు మున్సిపాలిటీలు 24 గ్రామీణ మండలాల్లో శనివారం ఉదయం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సాధ్యమైనంతవరకు శనివారమే 100 శాతం పంపిణీ పూర్తిచేయాలని, ఏవైనా కారణాలతో ఆ రోజున అందుకోలేని లబ్ధిదారులకు మార్చి 2వ తేదీ సోమవారం పింఛన్ అందజేయాలని సూచించారు.

## హైస్కూల్లో విద్యాబోధనపై.. వర్తక సంఘం సభ్యులు ఆరా

గొలుగొండ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఏ ఎల్ పురం హైస్కూల్లో విద్యాబోధనపై స్థానిక వర్తక సంఘం సభ్యులు ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం అయ్యారు. ప్రధాన ఉపాధ్యాయులు ఎంఈఓ 2 కృష్ణ ప్రసాద్ ద్వారా బోధన అంశాలపై ఆరా తీశారు. మెరుగైన విద్యాబాధన తోపాటు వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధతో విద్య అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన వసతి సౌకర్యాలు తదితర అంశాలను ప్రతీది పరిశీలించి విద్యార్థుల పనితీరుపై ఎప్పటికప్పుడు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో అనకాపల్లి పోలీస్‌కు రజతపదకం

అనకాపల్లి (కైలాసగిరి), ఫిబ్రవరి 27: (ప్రభాత వార్త)



ఇటీవల విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రంలో జరిగిన 9వ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ 2026లో అనకాపల్లి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు రజత పతకం సాధించి జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆయనను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఫిబ్రవరి 23,2026న జరిగిన పోటీల్లో మాస్టర్స్ కేటగిరిలో శ్రీనివాసరావు రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు.శ్రీనివాసరావు 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. ప్రస్తుతం ఆయన ఆర్మ్డ్ రిజర్వ్ కైలాసగిరి, విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తూనే, జిల్లా పోలీస్ జిమ్ ట్రైనర్‌గా అధికారులు, సిబ్బందికి తర్ఫీదునిస్తున్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హెటిరో ప్రతినిధులు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర భక్తులకు కొంగు బంగారం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ భాగంగా శుక్రవారం ఉదయం హెట్టిరో సంస్థకు చెందిన డైరెక్టర్ మోహన్‌రెడ్డితో పాటు ప్రతినిధులు కుల్లయ్య రెడ్డి, ఎం. సుబ్బారెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి, రాజారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చ కులు వారికి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## వి బి జి రామ్ జి చట్టం 2026 అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

(రాంబిల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)



జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో వచ్చిన వి. బి. జి రామ్ జి (వికసిత్ భారత్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్) చట్టం 2026 అమల్లోకి వచ్చే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి సామాజిక, వ్యక్తిగత, ఆస్తులు పెంచడంపై చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో ఎం. జయమాధవి చెప్పారు, కలెక్టర్ ఆదేశాలతో గ్రామాల్లో కొత్త చట్టంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు, స్థానిక మండల పరిషత్తు కార్యాల యంలో దీనిపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో డివి. రమణరాజు, ఉపాధి పథకం ఏపీవో శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ప్రారంభించిన హోమ్ మంత్రి అనిత

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)



ఎస్.రాయవరం మండలానికి సంబంధించిన స్వచ్ఛ రథం ను శుక్రవారంహోమ్ మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా సాధనలో భాగంగా మండల పరిషత్ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న ఈ స్వచ్ఛ రథం మండలంలోని ప్రతీ గ్రామంలో రోజుకి ఒక గ్రామం చొప్పున ప్రజలకు అందుబాటులో ఉంటుందని. ప్రజల వద్ద నుండి పొడీ చెత్తను తీసుకుని వాటి విలువ ఆధారంగా వారికి నిత్యావసర సరుకులు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన స్వచ్ఛ గ్రామాలను సాధించడం ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మీనా కుమారి. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ. ఏవో రమేష్ బాబు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ లబ్ధిదారులకు రూ.లక్ష జమ చేయాలి

- పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి: యూనిట్ కాస్ట్ 10 లక్షలకు పెంచాలి
- ధర్నాలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్

పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త



ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాడేరు మోదకొండమ్మ తల్లి గుడి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం పాడేరుఐటీడీఏ ముందు మహాధర్నా నిర్వహించారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మాన్నపడాల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాధర్నాలో సంఘీభావం తెలపడానికి వచ్చిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ,పీఎం జన్మన్ స్కీమ్ 2023లో భారత ప్రభుత్వం అత్యంత వెనుకబడిన పి.టి.జి. తెగల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి 24వేల కోట్ల రూపాయలతో పథకం ప్రారంభించిన మోడీ ప్రభుత్వం నేటి బడ్జెట్‌లో చిల్లి గవ్వ కూడా కేటాయించకపోవడం వల్లనే లబ్ధిదారుల గృహాలు మొండి గోడలే దర్శనం ఇస్తున్నాయని ఆయన విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయలు రాయితీ ఇచ్చి నిరుపేదలైన ఆదివాసులకు ఇల్లు బకాయి సొమ్ము చెల్లించడానికి జాప్యం చేయడం తగదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు లక్షల 39 వేల రూపాయలు యూనిట్ కాస్ట్‌గా నిర్ణయించడం తగదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా యూనిట్ ధర 10 లక్షలు పెంచాలని ఆయన కోరారు. ఆదివాసీల పోరాటం వల్ల అదనంగా ఒక్క లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పెంచినట్లు జీవో నెం.9 విడుదల చేసి సంవత్సర కాలం దాటినా ఏ ఒక్క లబ్ధిదారుడికి చిల్లి గవ్వ కూడా చెల్లించలేదని, మరోవైపు పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడం చాలా బాధాకరమని, ఆదివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు, బాక్సైటు మైనింగ్ దోపిడీలో ఉన్న శ్రద్ధ... ఆదివాసుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ లేదని శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివాసి నిరుద్యోగులు చాలా కాలం నుండి స్పెషల్ డీఎస్సి సాధన కోసం ఉద్యమిస్తున్నారని, ఎన్నికల ముందు 100 రిజర్వేషన్ ఇస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు వాటిని విస్మరించి కాలయాపన చేస్తున్నారని, అల్లూరి జిల్లాలో మొత్తం 54 మందికి మాత్రమే మెగా డీఎస్సీలో ఆదివాసులు ఉద్యోగం పొందడం రాజ్యాంగ దిక్కారమన్నారు. 100 ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ అమలుకు ఈ అసెంబ్లీ సమావేశంలో బిల్లు పెట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అసెంబ్లీలో ఆదివాసి సమస్యలు పరిష్కారం కోసం చర్చించడం మానేసి రాజకీయ రగడ కోసం కల్తీ లడ్డు పేరుతో ప్రజా సమస్యను దారిమళ్లిస్తున్నారని, అధికార ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే వైఖరి కలిగి ఉండడం అన్యాయమన్నారు. లడ్డు విషయంలో సిట్ నివేదిక బహిర్గతం చేయాలని, చిత్తశుద్ధి ఉంటే బాధ్యులను శిక్షించాలని ఆయన అన్నారు.ఈ మహాధర్నాలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పల నరసయ్య, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర,జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్,జిల్లా సహాయ కార్యదర్శి బాలయ్య,సాగిన చిరంజీవి,, సత్యనారాయణ, సూర్యనారాయణ,, బుజ్జిబాబు,చినబాబు, సోమన్న,ఎస్. చిట్టిబాబు, నర్సయ్య బుజ్జిబాబు, సూరిబాబు, కృష్ణారావు , గంగాధరం తదితరులు మాట్లాడగా జిల్లై ఉన్న లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, కొణతాల సతీష్ గూడెపు సూర్య ప్రకాష్, లకే రత్నబాయి, పలాసి రమణమ్మ, విశ్రాంత ఉద్యోగస్తులు కురస లక్ష్మయ్య, జంపరంగి సత్తిబాబు, గంట వెంకటేష్,మోద స్వరూప, తదితరులు పాల్గొన్నారు

## నేడు అక్షరాంధ్రపై సమన్వయ సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు అక్షరాంధ్ర కార్యక్రమంపై సమన్వయ సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. వెలుగు ఏ.పి. యం, సీసీలు, ఉపాధిహామీ ఏ. పి. ఓ, ఫీల్డ్ అసిస్టెంట్స్, టి. ఏ లు, మండల విద్యాధికారులు, సి ఆర్పీలు తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేస్తున్నారు. మండల ప్రత్యేకాదికారి వై. మల్లేశ్వరరావు కార్యక్రమానికి వస్తున్నారని అన్నారు. రాజవొమ్మంగి మండలంలో 8 వేల మందికి నిరక్షరాస్యులకు ఉచితంగా 800 మంది వలంటీర్లు బోధన చేశారన్నారు. విద్యా ప్రగతిపై మార్చి 2, 4, 10 తేదీల్లో పరీక్షలు ఉంటాయని, 15 తేదీన చివరి పరీక్షలని ఎంపిడిఓ వెల్లడించారు.

## పార్టీలు మార్చే మీరు ప్రజాసంక్షేమం కోసం మాట్లాడే అర్హత ఉందా..

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



పార్టీలు మార్చే మీరు ప్రజాసంక్షేమం కోసం మాట్లాడే అర్హత వుందో లేదో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని ఊర్లకులపాడు గ్రామ మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మకు మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజు, వైస్సార్సీపీ నాయకులు మంప నరసింహం సూచిస్తున్నారు. శుక్రవారం పత్రికా ప్రకట్ననగత ప్రభుత్వంలో కిడ్నీ సమస్య వుందని చెప్పారు. మీరు అప్పుడు వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన పది రోజులకే టిడిపిని వదిలి వైస్సార్సీపీ కండువా కప్పుకున్నారన్నారు. పార్టీ నెగ్గిన తర్వాత జెండాలు మార్చి జనాలను పక్కదారి పట్టించే సంస్కృతి మాలో లేదన్నారు. కనీసం గత ఎన్నికలలో పంచాయతీ సర్పంచ్‌గా కూడా మీకు ప్రజలు పట్టం కట్టలేదంటే మీ పరిస్థితి ఏమిటో ఒకసారి తెలుసుకోండని అన్నారు. మీరు జడ్పీటీసీగా వుండి ఆ గ్రామంలో ప్రభుత్వ పథకంలో ఇల్లు కట్టుకున్న గిరిజనులకు చివరి దశ బిల్లులు కూడా ఇప్పించుకోవలేకపోవడం మీ గొప్పతనమన్నారు. ఊర్లకులపాడు గ్రామంలో పాఠశాల భవనాలు సీసీ రోడ్డులు త్రాగునీటి పథకాలు వైస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగాయన్నారు. మీరు కరెక్టుగా వుండి ఎదుట వ్యక్తులను విమర్శించండని సూచిస్తున్నారు.

## జడ్డంగి శివాలయం వద్ద పర్యాటక పార్కు ఏర్పాటుకు కృషి..

- ఎమ్మెల్యే శిరీషదేవి భాస్కర్ హామీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త






పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి వద్ద సుమారు 400 సం. చరిత్ర కలిగిన కొండగుహల్లో స్వయంభుగా వెలసిన పురాతన భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వారి ఆలయం సమీపంలో జలపాతం వద్ద 2 ఎకరాల ఖాళీ ప్రదేశంలో పర్యాటకపార్కు నిర్మించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, పర్యాటక మంత్రివర్యులుకు నివేదించి పర్యాటకపార్కు మంజూరు చేయించాలని కోరడం జరిగిందని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి భాస్కర్ పేర్కొన్నారు. రూ.93 లక్షల వ్యయం అవుతుందని ప్రభుత్వ ఇంజనీర్లు రూపొందించిన ఎస్టిమేట్ కాపీలు, పరవళ్ళు తొక్కుతూ ఉరక జలపాతం వద్ద రమణీయ దృశ్యాలు ఫొటోలు తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్ ఎమ్మెల్యే వారికి అందజేశారు. అదేవిధంగా రాజవొమ్మంగి మండలంలో చెరువుకొమ్ముపాలెం నుండి జడ్డంగి అన్నవరం వరకూ 7మీటర్ల వెడల్పు ఆర్ అండ్ బి రహదారి రూ.12 కోట్ల 95 లక్షల ఎస్టిమేషన్ వ్యయంతో నిర్మించాలని ,25లక్షల వ్యయంతో ఉర్లాకులపాడులోని బండకొండ రిజర్వాయర్ కూలిపోయిన స్లూయిజ్ పునః నిర్మాణం చెయ్యాలని ఎమ్మెల్యే కోరగా, సంబంధిత మంత్రివర్యులకు నివేదించి గ్రాంట్ మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిభాస్కర్ హామీ ఇచ్చారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గణజాల తాతారావ్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నిమిత్తం అమరావతిలో ఉన్న ఎమ్మెల్యే శిరీషభాస్కర్ అసెంబ్లీ సమావేశం అనంతరం తెలుగుదేశం సీనియర్ గణజాల తాతారావ్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, జడ్డంగి గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు కంటపురెడ్డి వీరబాబు(శ్రీను), గణజాల మల్లిఖార్జున కలిసి పర్యాటకంగా మన ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గాంబిక ఆలయంలో అన్న సమారాధన

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త)

మండల కేంద్రమైన ఎస్ రాయవరం కర్రి వీధిలో వేంచేసియున్న దుర్గంబిక ఆలయంలో శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కర్రి ఈశ్వరరావు మాట్లాడుతూ.. కర్రి వెంకటేశ్వరరావు కుమారి దంపతుల ఆధ్వర్యంలో అన్న సమాధానం కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రధాన దేవాలయాల్లో జిసిసి స్టాల్స్ ఏర్పాటు

**- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రధాన హిందూ దేవాలయాల్లో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ (జిసిసి) ఆధ్వర్యంలో అరకు వ్యాలీ కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ అవసరాలకు ఆర్గానిక్ పసుపు పొడి సరఫరా చేయాలని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అమరావతి సచివాలయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ప్రతిపాదనలను వివరించి, జిసిసి తరఫున గిఫ్ట్ ప్యాక్‌ను అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో జిసిసి స్టాల్స్ ఏర్పాటు ప్రక్రియకు సానుకూల స్పందన లభించిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన దేవాలయాల్లో కూడా స్థలం కేటాయించి స్టాల్స్ ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ స్టాల్స్ ద్వారా భక్తులకు సహజ, ఆర్గానిక్ మరియు గిరిజనుల చేత తయారైన నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదే విధంగా ఆలయాల్లో వినియోగించే పసుపు పొడిని స్థానిక మార్కెట్లలో కాకుండా జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాడేరు ప్రాంత గిరిజన రైతులు సంప్రదాయ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన పసుపు అధిక నాణ్యతతో పాటు రసాయన రహితంగా ఉండటం వల్ల ఆలయ వినియోగానికి అనుకూలమని వివరించారు. ఈ చర్యల ద్వారా గిరిజన రైతులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు సహజ ఉత్పత్తులకు ప్రోత్సాహం లభిస్తుందని, రాష్ట్రంలోని గిరిజన ఆర్థికాభివృద్ధికి ఇది దోహదపడుతుందని జిసిసి ఛైర్మన్ శ్రావణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌తో పాటు రాష్ట్ర సాధు పరిషత్ గౌరవ అధ్యక్షులు అట్లూరి నారాయణరావు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి లేకుండా లక్ష్యంతో పరీక్షలను వ్రాయాలి: ఎస్.ఐ.

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



విద్యార్థినులు మానసిక ఒత్తిడి లేకుండా ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో పరీక్షలను వ్రాయాలని రాజవొమ్మంగి ఎస్.ఐ. శివకుమార్ గిరిజన విద్యార్థినులకు సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి అధ్యక్షతన పదోతరగతి విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ శివకుమార్ మాట్లాడుతూ పరీక్షలు అయ్యే వరకూ ఇంటికి వెళ్ళాలనే ఆలోచన వద్దని అన్నారు. పరీక్షల్లో కూడా ముందు బాగా వచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయాలన్నారు. అప్పుడు సమయం ఉంటే మిగతా ప్రశ్నల జవాబులు కోసం ఆలోచించా లన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పదో తరగతి మార్కులు ఉన్నత స్థాయి దోహదపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి, వై స్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, 80 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో సంచార వైద్య శిబిరాలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



శుక్రవారం రత్నాలపేట, మారేడుబాక గ్రామాల్లో 104 సంచార ప్రభుత్వ వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగింది. 50 మంది రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి. మురళీ, ఏ.ఎన్.యం. రామలక్ష్మీ, 104 డి.ఇ.ఓ. శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. శనివారం ఓ కుర్తి, ఒగిపాలెం గ్రామాల్లో సంచార వైద్య శిబిరాలు జరుగుతాయని డా. నాగార్జున, డా. పావని తెలియజేసారు. అనారోగ్య సమస్యలుతో ఉన్నవారు వైద్య శిబిరం వద్దకు వచ్చి వైద్యసేవలను పొందాలని అన్నారు.

## లక్ష్మీపురం ఎఫ్ఎన్ఓపై చర్యలు తీసుకోవాలి

**- మీడియా సమావేశంలో పి.హెచ్.సి సిబ్బంది**

**ఎటపాక, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)**



గత కొన్ని నెలలుగా తన విధుల పట్ల అలసత్వం ప్రదర్శించడమే కాకుండా తమ విధులకు ఆటంకం కలిగిస్తున్న లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎఫ్ఎన్ఓ పై చర్యలు తీసుకోవాలని పీ.హెచ్.సి సిబ్బంది అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. సదరు ఎఫ్ఎన్ఓ తన విధి నిర్వహణలో భాగంగా చేయవలసిన విధులు పాటించకుండా తమకు సహకరించకపోవడంతో తామంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ విషయాన్ని స్థానిక వైద్యులు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఎఫ్ఎన్ఓ ను పలుమార్లు హెచ్చరించి నోటీసులు జారీ చేసినా ఆమె ఖాతరు చేయకుండా మొండి వైఖరి అవలంబిస్తుందని , అలాగే తనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారా..? అంటూ తమపై ఆరోపణలు చేస్తూ మానసికంగా వేధింపులకు గురిచేస్తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా ఇదే విషయాన్ని ఇప్పటికే ఐటీడీఏ పీవోతో పాటు తమ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని వారు మీడియా సమావేశంలో వెల్లడించారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి విధుల పట్ల తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారు. ఈ సమావేశంలో స్టాఫ్ నర్సులు డి.కళ్యాణి, ఎస్.సీత, ఎస్.ఆదిలక్ష్మీ, ఫార్మసిస్ట్ జె.ఉదయలక్ష్మీ, ల్యాబ్ టెక్నీషియన్ జి.నాగు, ఎంపిహెచ్ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఎంపిహెచ్ఎస్ కె.గంగరాజు, ఎంపీహెచ్ఏ ఎస్.తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేగితోటలో త్రాగు నీటి సమస్య పరిష్కరిస్తాం

**- టీడిపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్**

**చింతూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



వేగితోటలో త్రాగు నీటి సమస్య పరిష్కరిస్తామని చింతూరు టీ డి పి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి, మఠం విజయ్ భాస్కర్ సూచనలతో వేగితోట గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు మహ్మద్ జమాల్ ఖాన్ అధ్యక్షత వాహించారు . గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే దృష్టిలో కి తీసుకెళ్లి వాటి పరిష్కారం నకు కృషి చేస్తామని జమాల్ ఖాన్ హామీ ఇచ్చారు. గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రముగా ఉన్నందున, అవసరమైన ప్రాంతాల్లో బోరింగ్‌లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని జమాల్ ఖాన్ తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు అందేలా పార్టీ తరఫున మరియు ప్రభుత్వ దృష్టికి ఎమ్మెల్యే ద్వారా తెలియచేసి సమస్య ల పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, మండలతెలుగు యు వత అధ్యక్షులు మహ్మద్ రియాజ్, మండల ఉపాధ్యక్షులు కట్టా శంకర్, మాజీ మండల అధ్యక్షుడు ఇళ్ల చిన్న రెడ్డి, మాజీ మండల కార్యదర్శి ఆకోజు నూకాచారి, రాంచోడవరం మార్కెట్ కమిటీ సభ్యుడు పి. సాల్మన్ రాజు, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓబీలనేని నరసింహారావు, యూనిట్ ఇన్‌చార్జ్ శీలం తమ్మయ్య, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరణం లక్ష్మయ్య, చింతూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు సోడి శ్రీను, మండల నాయకురాలు కారం సత్యవతి, రావులమ్మ, తుర్రం సూరి, గ్రామ పెద్దలు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

**పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 95, రెవెన్యూ క్లినిక్ కు 30 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణ మూర్తి నాయక్, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, ఆర్ డబ్ల్యుఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, పలువురు తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల సీహెచ్‌సీలో బాధ్యతల మార్పు

**- డాక్టర్ పాండా సతీష్‌కు సత్కారం - డీడీఓగా డాక్టర్ పి. మహేష్ రెడ్డి బాధ్యతల స్వీకారం**

**అడ్డతీగల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పోలవరం జిల్లాలోని అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో పరిపాలనా మార్పులు చోటుచేసు కున్నాయి. ఉన్నత చదువుల కోసం వెళ్లనున్న డాక్టర్ పాండా సతీష్‌కు ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కారం నిర్వహించారు. సేవా కాలంలో ఆయన అందించిన వైద్యసేవలను స్మరించుకుంటూ సిబ్బంది అభినందనలు తెలిపారు. డాక్టర్ పాండా సతీష్ అడ్డతీగల ప్రాంతంలో సేవలందించిన కాలంలో పలు ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ ప్రజలకు సమీప వైద్యసేవలు అందించడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో మాతృ-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, సాధ్యమైనంతవరకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు కృషి చేసినట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఆయన ఉన్నత చదువుల కోసం వెళ్లడం వ్యక్తిగత పురోగతికి సూచికగా ఉన్నప్పటికీ, స్థానికులకు ఒక అనుభవజ్ఞుడైన వైద్యుడి సేవలు కొంతకాలం దూరమవుతున్నాయన్న భావన వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాక్టర్ పి. మహేష్ రెడ్డి డీడీఓగా (డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్) పూర్తి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ, ఆసుపత్రి సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. హాస్పిటల్‌కు వచ్చే ప్రతి రోగి మా బాధ్యత. సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించడం మా ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు.

## పాడేరు మేజర్ పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

**పాడేరు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పాడేరు మేజర్ పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు శుక్రవారం జిల్లా గ్రామ పంచాయితీ అధికారి కే.చంద్రశేఖర్రావు, డిప్యూటీ ఎంపీడీవో పాడేరు ఆర్.వి.ఎస్ రమేష్ పర్యవేక్షణలో నిర్వహించారు. పాడేరు పట్టణంలో ఉన్న ప్రతి షాపు వద్ద శుభ్రత పాటించాలని, అలాగే వారపు సంతలో ప్లాస్టిక్ వాడకాలను పూర్తిగా నిషేధించడం జరిగిందనీ ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాడేరు ఆర్.వి.ఎస్ రమేష్ హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకం దాడులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతిషాప్‌లో కూడా ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని వ్యాపారుల్లో అవగాహన తీసుకువచ్చారు. అంతే కాకుండా వ్యాపారులు ప్లాస్టిక్ నిషేధానికి వ్యతిరేకంగా ప్లాస్టిక్ వినియోగిస్తే ఐదు వేల నుంచి పదివేల రూపాయలు వరకు జరిమానా విధించడం జరుగుతుందని వ్యాపారులకు పాడేరు ఆర్.వి.ఎస్ రమేష్ హెచ్చరించారు. పంచాయితీ కాల్వల్లో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులచే తొలగింపచేసి శుభ్రం చేసారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశా లవిద్యార్థులకు "డ్రోన్ పైలెట్ శిక్షణ కార్యక్రమం"

**పాడేరు,ఫిబ్రవరి27, ప్రభాతవార్త**



యువత సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవాలనీ పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి పేర్కొన్నారు. పీఎం ఉ ష(జి ఐ ఈ ఐ) స్కీములో భాగంగా డిగ్రీ కళాశాలలో ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థునులకు ఈ నెల 23 తేదీ నుండి 27 తేదీ వరకు ఐదు రోజులు "డ్రోన్ పైలెట్ శిక్షణ కార్యక్రమం" నిర్వహించారు. ఈ శిక్షణను ఎరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ విశాఖపట్నం వారిచే నిర్వహించారు. రిసోర్స్ పర్సన్స్ గా కే.కృష్ణారావు, జాయింట్ జోనల్ మేనేజర్, ఎం. శ్రీకాంత్ సీనియర్ ఆఫీసర్‌చే టెక్నికల్ నాలెడ్జ్, డ్రోన్ యొక్క ఇంట్రడక్షన్, డ్రోన్‌ను ఎలా ఎగురు వేయాలి, అనే అంశాలపై ఐదు రోజులు సర్టిఫికెట్ కోర్సును వివరించారు. శుక్రవారం చివరి రోజులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పీ.ఎం. ఉషా కోఆర్డినేటర్ డాక్టర్ టి.ఎన్.రసూల్, మహిళా సాధికారిక కన్వీనర్ కే.నిర్మల, కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, సుమిత్ర లావణ్య ప్రసన్న పాల్గొన్నారు.

## విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**- పాడేరు ఐటిడిఎ ఎదుట ఎపిటిఎఫ్ ధర్నా**

**పాడేరు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట మరియు పెదబయలు మండలాల ఉపాధ్యాయులతో పెద్ద ఎత్తునపాడేరు ఐటిడిఎ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జగన్ మోహన రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలలో ఉపయోగించరాదని, ఉపాధ్యాయులకు కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఉన్నత పాఠశాలలలో ప్రాథమిక విద్యార్థులను కలపకుండా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మాత్రమే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు అలానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి ఐఆర్ 30 శాతం ఇవ్వాలని, ప్రతీ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియం లను కొనసాగించాలని, అల్లూరి జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఉండాలని జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బౌడు. గంగరాజు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అలానే జి ఓ నెంబర్ 3 బదులుగా 5 వ షెడ్యూల్ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ గిరిజను కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబిడి. శ్యాంసుందరం, జిల్లా కార్యదర్శులు శెట్టి. శాంతకుమారి, మోదకొం డ జి. మాడుగుల మండలం, పాడేరు, హుకుంపేట మరియు పెదబయలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింహాచలం నాయుడు, ధనుర్జాయ్, సోమినాయుడు పీ.. బాబురావు, ఏం. సత్యారావు, భీమరాజు, జి.. మాధవరావు (చంటి). తిరుపతి రావు మరియు ఏం. కైలాసం మరియు 4 మండలాల ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సభ్యులు పాల్గొని విజయవంతం చేసి పాడేరు తహశీల్దారు కి మెమొరాండం అందజేసి ప్రభుత్వానికి పంపించాలని కోరామని జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్ రావు కోరారు.

## నేడు ఊర్లకులపాడు గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో మారేడుబాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో కిడ్నీ సమస్యపై ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి శనివారం ఉదయం 11 గంటలకు పర్యటించనున్నారని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపిడిఓ తెలియజేస్తున్నారు.

## ఎమ్మెల్యే బత్తులను కలిసిన మండలాల జనసేన నాయకులు

**ఎటపాక: ఫిబ్రవరి 27 ( ప్రభాతవార్త)**



రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను గురువారం రాజమండ్రి లోని ఆయన నివాసంలో రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన 12 మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల వేదనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముంపు మండలాలైన ఎటపాక, చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం ప్రాంతాలు పోలవరం ప్రాజెక్టు వెనక జలాల ప్రభావంతో ప్రతి ఏడాది ముంపునకు గురవుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. 41.5 కాంటూరు లెవల్ ప్రాతిపదికన కాకుండా ఎటపాక మండలాన్ని మొత్తంగా ఒకే యూనిట్‌గా పరిగణించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పునరావాస ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని తక్షణమే అమలు చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, అర్హులైన నిర్వాసితులందరికీ భూ ప్యాకేజీ మంజూరు చేసి పెండింగ్ భూ వివాదాలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. గ్రామాల్లో పాడైన అంతర్గత రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించారు. గుండాల ఇసుక ర్యాంప్‌లో ఇసుక కొనుగోలు చేసి తెలంగాణకు అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ముంపు మండలాల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని, ఈ అంశాలను జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం నియోజకవర్గం లోని పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై కూడా విస్తృతంగా చర్చించారు. నేతల వినతిపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల తీవ్రతను గుర్తిస్తున్నానని, క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మారాసు గంగాధర్‌తో పాటు 12 మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వీర మహిళలు, జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాగునీటి శుద్ధి పరికరం ఏర్పాటు

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**



రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, రోగులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు, తాగునీటి శుద్ధి పరికరం (ఆర్.ఓ వాటర్) మిషన్ ఏర్పాటు చేశారు. శుక్రవారం సంభందిత నీటి శుద్ధి పరికరాన్ని ఎంపిపి కారం లక్ష్మీ, డిప్యూటి డి.ఎం.అండ్.హెచ్ ఒ డాక్టర్ పుల్లయ్యలు ప్రారంభించారు. ఈ పరికరాన్ని ఆసుపత్రి నిర్వహణ నిధులు రూ.30 వేల రూపాయల నిధులతో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. ఆసుపత్రిలో ఇన్నాళ్ళుగా తాగేందుకు శుద్ధి నీరు అందుబాటులో లేకపోవటంతో, వైద్య చికిత్సల కోసం దూరాభార గ్రామాల నుండి ఆసుపత్రికి వచ్చే రోగులు నానా అవస్థలు పడ్డారన్నారు. నేటితో ఆసుపత్రికి వచ్చే రోగులతోపాటు, ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బందికి తాగునీటి సమస్య తీరనుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని, పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి.లక్ష్మి, ఎంపిటిసి పూనెం.ప్రతీఫ్ కుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ షేక్.నిలుఫర్, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ స్వర్ణలత, పి.హెచ్.ఎన్ భద్రకాళి, వైద్య ఆరోగ్య సిబ్బంది కారం.రత్తయ్య, సత్యనారాయణ, శ్రీను, ప్రియాంక, సుబ్బు, శాంతి ప్రియ, మీనా, వినుత, ఏసు, సిపిఎం నాయకులు కారం.సుందరయ్య, పంకు.సత్తిబాబు, గండిపుడి.లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వీడ్కోలు వేడుకలు

**- పదోతరగతి ఫలితాల్లో పాఠశాలకు మంచి పేరు తేవాలి - ప్రిన్సిపల్ ప్రభాకర్ పిలుపు**

**అడ్డతీగల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవనాల నిర్మాణం వరకు మాత్రమే పరిమితం కాదని, విద్యార్థుల ప్రతిభ, ఫలితాలే నిజమైన ప్రతిష్ఠను తీసుకువస్తాయని అడ్డతీగల గిరిజన సంక్షేమ గురుకుల బాలుర ప్రాథమికోన్నత పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ స్పష్టం చేశారు. పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి అని పిలుపునిచ్చారు. గత సంవత్సరం ఏప్రిల్ 23న ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి పరిస్థితులను ఆయన వివరించారు. అప్పటికి పాఠశాలలో 19 మంది ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులతోనే బోధన కొనసాగుతుండగా, ప్రాథమిక వసతుల లోపం స్పష్టంగా కనిపించిందన్నారు. జూన్‌లో విద్యాసంవత్సరం ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే విద్యార్థులకు సరైన భోజన వసతి లేకపోవడం గమనించి, ఉపాధ్యాయుల సహకారంతో తక్షణమే వంటశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటి సదుపాయం కల్పించి, విద్యార్థులు కూర్చొని భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్‌ను పద్ధతిగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. పాడైపోయిన పాత భవనాలను అధికారుల ఆదేశాలతో తొలగించి, కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలతో నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. అదనంగా పీఎంహెచ్ఈ నిధుల ద్వారా మూడు కోట్ల రూపాయలతో తరగతి గదులు, కోటి రూపాయలతో ప్రత్యేక డైనింగ్ హాల్ నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు కటిక నేలపై నిద్రిస్తున్న విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. వీడ్కోలు కార్యక్రమం సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సాహంగా సాగింది. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి వారికి బహుమతులు అందించి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చంద్రశేఖర్, పండు దొర తదితర విద్యార్థుల నటన ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, విద్యా కమిటీ చైర్మన్ బచ్చుల రాధాకృష్ణమూర్తి, ఎస్ఎంసి మెంబర్ అడపా లోవరాజు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకురావాలని అందరూ ఆకాంక్షించారు.

## జంతు హింస నివారణ చట్టంపై వ్యాసరచన పోటీలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి అధ్యక్షతన యానిమల్ రిసోర్స్ ఆర్గనైజేషన్ జై భారత జంతు సంక్షేమ సంస్థ ఆర్గనైజేషన్ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు జంతు హింస నివారణపై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాలలో శనివారం నిర్వహించారు. జంతువులు ఆవశ్యకతను రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ అవగాహనను కల్పించారు. అనంతరం విద్యార్థినులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. పోటీలో పాల్గొన్న విద్యార్థినులకు షీల్డ్స్, మెడల్స్ ను ఎస్. ఐ శివకుమార్, ఆర్గనైజేషన్ గోపాల్, ఆర్. సూరాబత్తుల అందించి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. సత్యవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకత వెలికి తీయాలి : జెడ్పీ చైర్‌పర్సన్ పి.విజయమ్మ



కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు విద్యార్థుల సృజనాత్మకత వెలికి తీసే బాధ్యతని శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయమ్మ అన్నారు. శుక్రవారం కంచిలి శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జరిగిన సైన్స్ వారోత్సవాల్లో పాల్గొని ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ఆయుర్వేదం నుండి ఏరోప్లేన్, బ్లాక్ బోర్డ్ నుండి బ్యాటరీ, కాఫీ నుండి సీసీ కెమెరా, దోస నుండి డైపర్, ఇంజిన్ నుండి ఇమెయిల్, గోలి సోడా నుండి గూగుల్, మైక్రోస్కోప్ నుండి మొబైల్, పెన్సిల్ నుండి పాప్ కార్న్, సోప్ నుండి ట్విట్టర్ వరకు ఇలా ఎన్నో సైన్స్ విషయాలు కనుగొన్న వందలాది మంది శాస్త్రవేత్తలు ఆవిష్కరణలు ఏర్పాటు చేశారు. శ్రీ విజ్ఞాన్ స్కూల్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం తమ సొంత నిధులతో ఖర్చుకు వెనకాడకుండా చేస్తున్న కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా ఉత్సాహపరుస్తుందని ఆమె అన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండడం ఎంతో ఆనందించదగ్గ విషయమని చెప్పారు. ప్రతి ఏటా ఈ పాఠశాల నుంచి నవోదయకు ఎంపిక కావడం, ఉపాధ్యాయులు, బాధ్యతతో విద్యార్థులకు బోధిస్తున్న విధానం మెచ్చుకోతగ్గదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి, జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు, మాజీ అధ్యక్షులు బంగారు కురయ్య, సీనియర్ టీడీపీ నాయకులు జగదీష్ పట్నాయక్, కొల్లి ఈశ్వరరావు, గుమ్మడి రామదాస్, మురళీమోహన్ పట్నాయక్‌లను దుశ్శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. శ్రీ విజ్ఞాన్ స్కూల్ హెడ్ మిస్ ఉమా మహేశ్వరి, సిహెచ్ ఆదినారాయణ ఆధ్యాపక సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## కొత్తమ్మతల్లి ఆదాయం రూ.6.81లక్షలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ప్రాంగణంలో ధర్మహుండీలు 93 రోజులుగాను లెక్కించగా రూ. 6.81.751 లు ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధర్మహుండీలను దేవాదాయ శాఖాదికారులు సమక్షంలో విప్పి లెక్కించారు. ఈ కార్యక్రమంలో మందస ఈవో ఎస్.నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, సభ్యులు మంచాల వెంకటరావు, దేవాది లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన..పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే వేటు



శ్రీకాకుళం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలతో యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టించారు. తొలుత డీసీసీబీ కాలనీలో పర్యటించిన ఆయన కాలువల్లో పేరుకుపోయిన పూడికను చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ప్రైవేట్ ఆర్ఓ ప్లాంట్లను పరిశీలించి,



ఆర్‌డబ్ల్యూఎస్ కెమిస్టుల ద్వారా నీటి నమూనాలను సేకరించారు. నగరంలోని అన్ని ఆర్ఓ ప్లాంట్లపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను అక్కడి కక్కడే ఆదేశించారు. పీఎస్ఎన్ఎం, డగ్లస్ పాఠశాలల పరిసరాలను తనిఖీ చేసిన కలెక్టర్, కూరగాయలు, పండ్ల వ్యాపారులు రోడ్ల పక్కన నిర్లక్ష్యంగా వ్యర్థాలు వేయడంపై తీవ్రంగా స్పందించారు. వ్యర్థాలను ప్రతిరోజు మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని, లేనిపక్షంలో దుకాణాలను సీజ్ చేయాలని హెచ్చరించారు. రిమ్స్ ఆసుపత్రి పరిసరాల్లో డ్రైనేజీలు, రోడ్లను పరిశీలించిన కలెక్టర్, చెత్తను డస్ట్ బిన్లలో వేయకుండా రోడ్లపై విసిరే వారిపై భారీ జరిమానాలు విధించాలని ఆదేశించారు. ఈ విషయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలోని ఎస్టీ పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించి, వంటగది, వసతి గదులను తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న బాత్‌రూమ్ పనులపై పలు సూచనలు చేస్తూ, విద్యార్థులు తప్పనిసరిగా కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని వార్డెన్లకు దిశానిర్దేశం చేశారు. శాంతినగర్ మున్సిపల్ పంప్ హౌస్ వద్ద ఐపీఎం (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్) బృందం సేకరిస్తున్న నీటి నమూనాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. డయేరియా ప్రభావిత ప్రాంతాలతో పాటు నగరంలోని అన్ని వార్డుల నుంచి శాంపిల్స్ సేకరించాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా యంత్రాంగం పనిచేస్తోందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :

సీపీఎస్ రద్దుచేసి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దవళ సరస్వతి అన్నారు. రాష్ట్ర ఏపీటీఎఫ్ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట జలుమూరు, కోటబొమ్మాళి మండలాలకు చెందిన ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించి స్థానిక తహసీల్దార్ అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం తీసుకు రావాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలని, అసెస్‌మెంట్ బుక్లెట్ విధానం తొలగించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి డి.గోవిందరావు, జలుమూరు, కోటబొమ్మాళి ఏపీటీఎఫ్ నాయకులు నీల మెహన్‌రావు, ఎస్.మురళీధర్, రామారావు, శ్రీను, చల్ల కేశవరావు, నల్లబాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులు చేసి సాగునీరు అందించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త) :

36ఆర్, 38ఆర్ వంశధార కాలువలు మరమ్మత్తులు చేసి వచ్చే ఖరీఫ్‌లో రైతాంగానికి సాగునీరు అందించాలని గోవిందపురం డీసీ క్ర్రి అప్పారావు తెలిపారు. శుక్రవారం మండలంలోగల 36ఆర్, 38ఆర్ వంశధార కాలువలను వంశధార డీఈ శిమ్మ శ్రీనివాసరావు, ఏఈ డి.లోకేష్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మరమ్మత్తులకు గురైన షష్టాలను పరిశీలించి మరమ్మత్తులకు అంచనాలు వేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు.

## విద్యారంగ నిధులు వినియోగంపై పక్కా రికార్డులు ఉండాలి

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదలవలస, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)

విద్యారంగ అభివృద్ధి నిధులపై రికార్డులు పక్కాగా ఉండాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం అమరావతిలో వెలగపూడి సచివాలయంలోని పీయూసీ కమిటీ సమీక్ష సమావేశం ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన జరిగింది. గత ఐదేళ్ల వార్షిక నివేదికలు, ఆర్థిక లావాదేవీలు, పరిపాలన నిర్ణయాలు, తదితర కార్యక్రమాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. అదేవిధంగా బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ పనితీరు, గిరిజన సంక్షేమ కార్యక్రమాలు అమలు, ఆర్థిక నిర్వహణ ప్రభుత్వ నిధులు వినియోగం వంటి అంశాలపై పియుసి కమిటీ సభ్యులు అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఏర్పడిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు పారదర్శకత సమర్థవంతమైన నిర్వహణ ప్రజా నిధులు వినియోగంపై బాధ్యతయ్యుతగా వాటిని పాటించే విధముగా ఉండాలని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు, ఉన్నత విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## మనో వికాస్ జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒరియా రచయిత నవలాకారుడు మనోజ్‌దాస్ 92వ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజేంద్ర త్రిపాఠి, దుర్యోధన దొళాయి, మోహనరావు, సంతోష్‌కుమార్, ఈశ్వరరావు, దేవరాజు, బృందావనం, లోకేష్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు కోసమే ప్రజాదర్బార్



ఆమదాలవలస, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)

ప్రజా సమస్యల కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, సీనియర్ టిడిపి నాయకులు తమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే రవికుమార్ ఉంటారని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజాపాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతు నాగభూషణరావు, నాగళ్ళ మురళీధర్, రాడ విజయ్ కుమార్, చౌదల గోవిందరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర కార్యక్రమం పరిశీలన



కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

అక్షరాంధ్ర కార్యక్రమం పరిశీలనకు గాను శ్రీకాకుళం నుండి అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి డిప్యూటీ డైరెక్టర్ ముద్దాడ వెంకటరమణ, ఏపీడి సోమేశ్వరరావు, ఎంపీడీవో వి.తిరుమలరావు, ఏపిఎం, ఏపీఓ అంపురం అక్షర కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు అందరూ ఈ అక్షర కేంద్రాలకు వచ్చి చదువుకోవాలని కోరారు. అలాగే అక్షర కేంద్ర వాలంటీర్ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు అక్షర కేంద్ర వాలంటీర్లు, అంపురం వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో వైభవంగా శ్రీవేంకటేశ్వరుని కళ్యాణం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం అంగ రంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా వార్షికోత్సవం సందర్భంగా వేదం పండితులచే స్వామి వారి కల్యాణమహోత్సవం కన్నులపండుగగా నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను సంతబొమ్మాళి పుర వీధులలో తిరు వీధి నిర్వహించి విఘ్నేశ్వర పూజ, పుణ్యావచన, అంకురార్పణ కార్యక్రమం చేశారు. సంతబొమ్మాళి పండితులు బంకు పల్లి వెంకన్న బాబు ఆధ్వర్యంలో వేదపండితులు గోపాలకృష్ణ శర్మ స్వామి వారి కల్యాణం జరిపించారు. కోటబొమ్మాళి వాస్తవ్యులు బోయిన గోవిందరాజులు, శారదా దంపతులు సౌజన్యంతో ప్రతి ఏటా ఈ స్వామి వారి కళ్యాణం దగ్గరుండి జరిపించడం విశేషం. అలాగే గ్రామస్తులు, వందలాది మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు ఈ కళ్యాణంను తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## భావనపాడు తీరంలో సౌర విద్యుత్ కాంతులు

### ఎన్నికల హామీ నెరవేర్చిన మంత్రులు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గంలో సంతబొమ్మాళి మండలంలో మత్స్యకార గ్రామాలలో వెలుగులు నింపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీల మేరకు ఆయా గ్రామాలలో సోలార్ లైట్స్ (సౌర విద్యుత్ ఆధారిత దీపాలు) పంపిణీ చేశారు. ఉమిలాడ, భావనపాడు గ్రామాలలో సోలార్ లైట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో సాగర మాల ప్రాజెక్టులో భాగంగా తీర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో ఎంతో శుభపరిణామం తెలిపారు. భావనపాడు గ్రామానికి మంజూరైన 70 సోలార్ లైట్స్ను టూరిజం రోడ్డు హార్బర్ దగ్గరలో ఏర్పాటు చేశారు. ఇందుకు కృషి చేసిన కేంద్రమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు భావనపాడు మత్స్యకార నాయకులైన తులసీదాస్ ఆదినారాయణ, మురళీకృష్ణ, పరమేష్, చంద్రయ్య, సైన షణ్ముఖరావు, గ్రామ ప్రజలు కేంద్ర రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాభివృద్ధిపై మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే



పాతపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో విద్యా మరియు ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిసి పాతపట్నం నియోజక వర్గానికి సంబంధించిన పలు ముఖ్య సమస్యలు మరియు విద్యాభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండల కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు చేయాలని, ఎంజెపిఏపిబిసి (బాలికలు) హై స్కూల్‌కు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని, అబలాసింగి గ్రామంలో నూతన పాఠశాల భవనం నిర్మాణం చేయాలని కోరారు. ఎల్ఎన్ పేట మండలానికి శాఖా గ్రంథాలయం మంజూరు చేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పథకం కింద స్కూల్ భవనాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పాలిటెక్నికల్ కాలేజ్ మంజూరు చేసి స్థానిక విద్యార్థులకు సాంకేతిక విద్య అందుబాటులోకి తేవాలన్నారు. వంశధార ప్రాజెక్టు నిర్వాసితులపై నమోదైన కేసులను మానవతా దృష్టితో ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో విద్యా సదుపాయాలను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సదరు వినతులపై మంత్రి లోకేష్ సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గోవిందరావు పేర్కొన్నారు.

## శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంకు దాసురాజు విరాళం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి మరువాడ పంచాయతీ సర్పంచ్, జిల్లా తెలుగు యువత నాయకులు సూరాడ ధనలక్ష్మి దాసురాజు దంపతులు విరాళం అందించారు. ఈ విరాళం వారి పిల్లలు సంధ్య,మోక్షశ్రీ చేతులు మీదుగా ఆలయ కమిటీ సభ్యులు కుచెట్టి భాను ప్రకాష్‌కు అందించారు. సంతబొమ్మాళి గ్రామంలో త్వరలో ప్రతిష్ఠ జరుగుతున్న ప్రత్యక్ష దైవం,ఆరోగ్య ప్రధాతుడు అయిన శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయం కోసం విరాళంగా అందించిన దాసురాజు కుటుంబసభ్యులకు ఆ భానుడు నిత్యం ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాము.

## చేపలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ



ఆమదాలవలస, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)

జాతీయ మత్స్య అభివృద్ధి మండలి మరియు కృషి విజ్ఞాన కేంద్రం వారు చేపలు రొయ్యలతో పరిశుభ్ర పట్టుబడి, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై 5 రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేపలు రొయ్యలు పరిశుభ్ర పరిస్థితులలో పట్టుబడి మరియు అమ్మకం చేపడితే వాటి నాణ్యత తక్కువ కాకుండా ఉంటుందని చేపలతో అనేక విధాలుగా ఉత్పత్తుల తయారీ ద్వారా ఆదాయం పెరుగుతుందని వాటి ద్వారా ఉత్పత్తులు తయారీ ద్వారా మార్కెట్లో డిమాండ్ ఉంటుందని శిక్షణా న నిపుణులు డాక్టర్ వీరాంజనేయులు, డాక్టర్ కోటేశ్వర్ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చేపలను వివిధ రూపాలలో నాణ్యతను కోల్పోకుండా మార్కెట్ చేసుకోవడం ద్వారా మత్స్యకారులు ఆదాయం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ చేపలను మానవ ఆహారంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉండే పుష్కలంగా పోషకాలు ఉంటాయని, నాణ్యతగా వినియోగదారులకు అందించే విధానం తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




సీతంపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని సీతంపేట ఎస్సై వై.అమ్మనారావు శుక్రవారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పాఠశాలకు తీసుకు వెళుతున్న వాహన డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు అదే విధంగా వాహనదారులకు రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

శ్రీకాకుళం వార్త



## ప్రశ్నార్థకమైన సూపర్ సిక్స్... ఎక్కడ ఆ అభివృద్ధి? : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని, సంపద సృష్టిస్తారని ప్రజలకు వాగ్దానాలు చేసిన చంద్రబాబు నాయుడు అధికార పీఠం ఎక్కిన తరువాత సంపద సృష్టి మాట అటుంచి అప్పులు చేయడంలో మాత్రం తన పాత రికార్డులను తానే తిరగరాస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తం అయ్యిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు కానీ, ఇతర సంక్షేమ పథకాలు కానీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ప్రజలు వాపోతున్నారని, అప్పు తెచ్చిన వేల కోట్లు రాజధాని నిర్మాణం కోసమో లేదా కొత్త పరిశ్రమల కోసమో ఖర్చు చేస్తున్నారా అంటే అదీ లేదన్నారు. రాజధాని అమరావతిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, కొత్త ఆస్తుల సృష్టి జరగలేదన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చింది ఏమి లేదని బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. 20 నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను గందరగోళంలోకి నెట్టేశారన్నారని, ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలేమీ కల్పించకుండా కనీసం నిరుద్యోగ భృతిని కూడా నిలిపివేసి యువతను నిస్సహాయ స్థితిలోకి నెట్టారన్నారని మండిపడ్డారు. ఈ విధంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతను తీవ్రంగా మోసం చేసిందని లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆమె అన్నారు.

## 31 మందిపై బైండోవర్ కేసులు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరి నెలలో 31 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ పి.దుర్గా ప్రసాద్ చెప్పారు. ఇచ్ఛాపురం తహశీల్దార్ కార్యాలయంలో 11 మంది, కవిటి తహశీల్దార్ కార్యాలయంలో 20 మందిపై బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఒక గంజాయి కేసు, ఆరు ఒరిస్సా మద్యం కేసులు, 4 ఏపీ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసులు నమోదు చేశామని చెప్పారు. ఎంఆర్‌పి ధరకు మించి మద్యం అమ్మితే 14405 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ఉరి పోసుకుని తాపీమేస్త్రీ ఆత్మహత్య



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ఆముదాలవలస మండలం పొందూరు మండలం కింతలి గ్రామానికి చెందిన పైడి ఢిల్లేశ్వరరావు (50) అనే తాపీమేస్త్రీ ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు చెప్పారు. గత 15 సంవత్సరాలుగా ఇచ్ఛాపురంలో తాపీ పనులు చేస్తోన్న ఢిల్లేశ్వరరావుకు ఇద్దరు కుమార్తెలుకాగా వారికి వివాహం జరిగినట్లు చెప్పారు. చేసిన అప్పులు తీర్చలేక మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఎంబ్రాన్ స్కూల్ సమీపంలో టేకు చెట్టుకు లుంగీతో ఉరి పోసుకుని మృతి చెందినట్లు చెప్పారు. మృతదేహానికి పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముమ్మరంగా క్లోరినేషన్ పనులు



పాతపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని మంచినీటి సరఫరా ట్యాంకుల్లో క్లోరినేషన్ పనులు గత రెండు రోజులుగా ఈవో వి రామచంద్రరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా నిర్వహించారు. ముందుగా మేజర్ పంచాయతీ పరిధిలోని 5 వాటర్ ట్యాంకుల్లో నీటి నాణ్యత పరిక్షలను నిర్వహించి, వాటర్ ట్యాంకుల్లో క్లీనింగ్ పనులను నిర్వహించారు. అనంతరం క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. తాగునీటి సరఫరా ద్వారా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఈఓ రామచంద్రరావు పేర్కొన్నారు.

## క్లోరినేషన్ తప్పనిసరి : జిల్లా పరిషత్ సిఈవో డి సత్యనారాయణ



పాతపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ సిఈవో డి సత్యనారాయణ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం వివిధ కార్యక్రమాల ప్రగతిపై పర్యవేక్షించారు. పాతపట్నం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ఛాంబర్ లో పలు విషయాలుపై సమీక్షించారు. పి4 బంగారు కుటుంబాలు, కన్సిట్యూన్సీ టాప్ ప్రయారిటీ వర్క్స్ (ఫైనాన్సియల్ ఒనాన్ ఫైనాన్సియల్ వర్క్స్ ), హౌస్ టాక్స్ కలెక్షన్ వివిధ అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్థానిక శివశంకర్ కోలనిలోని మంచి నీటి సరఫరా ట్యాంక్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తము చేసారు. వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## బోరుభద్రలో సాగు పద్ధతులపై శిక్షణా కార్యక్రమం

పాతపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



మండలంలోని బోరుభద్ర గ్రామంలో జిల్లా వ్యవసాయ సాంకేతికత యాజమాన్య సంస్థ సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారి కే సింహాచలం రబీ పంటలలో చేపట్టవలసిన సాగు పద్ధతులు మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మొక్కజొన్న, పెసర, మినుము, రాగులు పంటల్లో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి సవివరంగా రైతులకు వివరించారు. తదుపరి క్షేత్ర పరిశీలన జరిపి జీరో టిల్లేజ్ మొక్కజొన్నలో విచ్చలవిడిగా యూరియా వాడకం చేయవద్దని మితంగా ఎరువులు వాడినా సరే అధిక దిగుబడులు సాధించుకోవచ్చని తెలియజేశారు. పెసర, మినుము ఐదు శాతం పూత వచ్చు సమయంలో 13 0 45 పొటాషియం నైట్రేట్ ఏడు గ్రాములు లీటర్ నీటికి కలిపి 200 లీటర్ల ద్రావణం పిచికారి చేసుకున్నట్లయితే మంచి దిగుబడి సాధించుకోవచ్చు అని సూచించారు. అదే విధంగా రాగులు సాగు చేసే రైతులు వెదజల్లు పద్ధతి లేదా గులి రాగి పద్ధతిలో సాగు చేసుకున్నట్లయితే అత్యధిక దిగుబడులు సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వనజ, శ్రీదేవి, సర్పంచ్ ప్రతినిధి సవిరిగాన శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కలమట భుజంగరావు, రైతులు భాస్కరరావు, దాలినాయుడు, సత్యనారాయణ, తిరుపతిరావు, వెంకట్రావు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు



వంగర ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలో గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాల్లోవేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆర్డబ్ల్యూఎస్ జేఈ దుమ్మరి చిన్నయ్య అన్నారు. శుక్రవారం వంగర మండలం ఓని అగ్రహారం, మగ్గూరు గ్రామంలోన మరమ్మతులకు గురైనటు వంటిబోర్లకు మరమ్మతులు చేపట్టారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణమే పరిష్కరించాలని, ఎక్కడా సమస్య రాకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కాంబోతుల శ్రీనివాస రావు, మెకానిక్కు పాల్గొన్నారు.

